ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



గుంటూరు జిల్లా వార్తలు

5

బుధవారం 15 అక్టోబరు 2025

ఎవరయ్యేనో కోటీశ్వరులు..!

- అభివృద్ధిలో ప్రత్యేకత చాటితే రూ. కోటి నజరానా
- గ్రామ పంచాయతీలకు కేంద్రం ఆఫర్

శివకాశీ టూ గుంటూరు

- దీపావళి బాణసంచా అక్రమ రవాణాపై కొరవడిన నిఘా

8లో..



ఆధార్‌తోనే.. యూరియా

- విచ్చలవిడి వినియోగానికి బ్రేకులు
- పైలెట్ ప్రాజెక్టుగా పెదకాకాని ఎంపిక
- ఎరువుల పంపిణీకి ఆధార్ అనుసంధానం
- ఎంత వాడాలో అంతే.. సాగుదారుడికే పంపిణీ

(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి)

యూరియా ఇష్టం వచ్చినట్లు వాడొద్దు.. ఇది పర్యావరణాన్ని విషతుల్యంగా మారుస్తోంది.. భూమి ఆరోగ్యాన్ని గుల్లచేస్తోంది.. అని వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఇటు పర్యావేరణవేత్తలు వేడుకుంటున్నా రైతులు పట్టించుకోవడంలేదు. ఏ పంటకు ఏ సమయంలో ఎంత యూరియా వాడాలో వ్యవసాయ శాఖ రైతులకు చెబుతున్నా పెడచెవిన పెడుతున్నారు. దిగుబడులు భారీగా పెరుగుతాయని ఇష్టం వచ్చినట్లుగా యూరియా, ఎరువులను వినియోగిస్తున్నారు. ప్రస్తుతం ఏ స్థాయికి వెళ్లిందంటే ప్రభుత్వం భారీగా యూరియా సరఫరా చేస్తున్నా అది సరిపోవడం లేదు. ఎక్కడ చూసినా యూరియా కొరత కనిపిస్తోంది. ప్రభుత్వంపై సబ్సిడీల భారంతో పాటు నేలతల్లి ఆరోగ్యానికి తూట్లు పొడుస్తున్న యూరియా వాడకానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నూతన విధానాన్ని తెచ్చింది. ఆధార్‌ను అనుసంధానం చేసి ఓటీపీ ద్వారా యూరియా పంపిణీ చేయాలని, అది ఎవరికి.. ఎంత అవసరమో అంతమేర పంపిణీకి నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. తద్వారా యూరియా విచ్చలవిడి వినియోగానికి చెక్ పెట్టనున్నది. కొరతను నివారించి బ్లాక్ మార్కెట్‌ను కూడా కట్టడి చేయనున్నది. మార్కెట్‌లో చౌకగా దొరికే ఎరువు యూరియాను రైతులు ఎక్కువగా వినియోగించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి కట్టడికి నడుంబిగించింది.

మూడు దఫాలుగా పంపిణీ

యూరియా విచ్చలవిడి వాడకం నిరోధించే క్రమంలో ఒకసారి కాకుండా మూడు దఫాలుగా పంపిణీ చేయనున్నది. ఉదాహరణకు రబీలో వరికి ఎకరాకు 284 కేజీల యూరియా, పత్తికి 245 కేజీల మాత్రమే వినియోగించాలని వ్యవసాయ శాఖ చెబుతుంది. వ్యవసాయ శాఖ చెబుతున్న లెక్కల ప్రకారం ఒక ఎకరా వరి సాగుకు మొదటి విడత 157 కేజీలు, రెండో విడత 127 కేజీల యూరియా మాత్రమే వేయాలి. ఈ ప్రకారమే రైతుకు వేర్వేరుగా యూరియా నిల్వలను అందజేయాలని అధికారులు నిర్ణయించారు. దీనివల్ల యూరియా అధిక వినియోగం అరికట్టవచ్చని ప్రభుత్వం చెబుతుంది.

నూతన విధానం ఇలా..

వెబ్ ల్యాండ్‌తో ఆధార్ అనుసంధానం చేస్తున్నారు. యూరియా పంపిణీకి ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానంలో భాగంగా ప్రతి రైతు వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. యూరియా కోసం రైతు సేవా కేంద్రానికి వస్తే ఆధార్ ఆధారంగా రైతు వివరాలు పరిశీలిస్తారు. ఆ తర్వాత ఆధార్‌కు అనుసంధానం అయిన రైతు ఫోన్ నెంబర్‌కు ఓటీపీ పంపుతారు. ఓటీపీ చెప్పిన తర్వాత రైతు పంట సాగుకు సంబంధించిన వివరాలు అందుబాటులోకి వస్తాయి. ఒక వేళ సదరు వ్యక్తి కౌలు రైతు అయితే పొలం యజమాని ఫోన్‌కు ఓటీపీ వెళ్తుంది. పొలం యజమాని ఓటీపీ చెబితే కౌలు రైతుకు కావాల్సిన యూరియా ఇస్తారు. యూరియా తీసుకునే ప్రతీ రైతు సాగు చేస్తున్న పంటకు సంబంధించి వ్యక్తిగత ధ్రువీకరణపత్రం ఇవ్వాల్సి ఉంటుంది.

పెదకాకానిలో కుస్తీ..

యూరియా దుష్పరిణామాలకు అడ్డు కట్టవేసేందుకు ప్రభుత్వం తీసుకువస్తున్న ఆధార్ అనుసంధాన విధానానికి పెదకాకాని ప్రయోగశాలగా మారింది. పెదకాకాని-3 రైతు సేవా కేంద్ర (మిగతా 6వ పేజీలో)

ఔషధాలకు.. అమలేది!



ప్రజారోగ్యంతో ముడిపడి ఉన్న ఔషధాల అమ్మకాలపై పర్యవేక్షణ కొరవడింది. చాలా రకాల మందులకు తగ్గిన జీఎస్టీ అమలు కావడం లేదు. ఇంకా పాత ఎంఆర్‌పీ ప్రకారమే మందులు విక్రయిస్తున్నారు. సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ అంటూ అధికార యంత్రాంగం ప్రచారానికే పరిమితమైంది తప్పిస్తే క్షేత్ర స్థాయిలో అమ లు చేయించడంలో విఫలమవుతోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రచార ఆర్భా టానికి ఇచ్చిన ప్రాధాన్యత కొత్త జీఎస్టీ ఫలాలను ప్రజలకు అందించే దిశగా చర్యలు తీసు కోలేకపోతున్నారు. జీఎస్టీ అమలు పై పర్యవేక్షణ పూర్తిగా కొరవడంతో వ్యాపా రులు ఇష్టారాజ్యంగా పాత ఎంఆర్‌పీలకే విక్రయిస్తున్నారు. ఈ పరిస్థితి పల్నాడు.. గుంటూరు.. బాపట్ల జిల్లాల్లో కనిపిస్తోంది.

- ఇంకా పాత జీఎస్టీతోనే మందుల విక్రయాలు
- చోద్యం చూస్తున్న అధికారులు
- అడిగితేనే కొత్త జీఎస్టీ అమలు
- సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ప్రచారానికే పరిమితం
- క్షేతస్థాయిలో కొరవడిన పర్యవేక్షణ

(గుంటూరు, ఆంధ్రజ్యోతి)

తగ్గిన జీఎస్టీ ఫలాలు రోగులకు ఇంకా అందని ద్రాక్ష చందాన మారింది. కొన్ని రకాల మందులకు జీఎస్టీ పూర్తిగా రద్దయినా అది అమలుకు నోచుకోవడంలేదు. ఇప్పుడు ప్రతి కుటుంబానికి మందులు ఓ నిత్యావసర వస్తువులా మారాయి. ప్రతి ఇంట్లో వృద్ధులు ఉన్నారు, అలాగే 50 ఏళ్ల పైబడిన వారిలో 50 శాతం మంది అలాగే షుగర్.. బీపీ.. గుండె సంబంధిత వ్యాధిగ్రస్థులు నిత్యం ఔషధాలను వినియోగిస్తారు. జీఎస్టీ తగ్గింపుతో ఔషధాల ధరలు తగ్గాయని వినియోగదారులు ఆనంద పడుతుంటే కొందరు దుకాణదారులు వాటిపై పాత జీఎస్టీనే అమలు చేస్తూ అధిక ధరలు వసూలు చేస్తున్నారు. ఇదేంటని అడిగిన వారికే తగ్గిన జీఎస్టీని అమలు చేస్తున్నారు. కొన్ని కార్పొరేట్ షాపులు కూడా ఇదే పంథాను అవలంబిస్తున్నాయి. అధికారులు జీఎస్టీ తగ్గిందని షాపుల వద్ద బోర్డులు ఏర్పాటు చేయించి చేతులు దులుపుకుంటున్నారు తప్పిస్తే పూర్తి స్థాయిలో అమలుకు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కనిపించడం లేదు. కొన్ని రకాల మందులకు 12, 18 శాతం జీఎస్టీ ఉండేది. ఆయా మందులకు 5 శాతం వరకు ప్రభుత్వం తగ్గించింది. కొన్ని రకాల మందులకు 6.25 శాతం, ఇంకొన్నిటికి 11.02 శాతం ఉంది. గతంలో కొన్ని రకాల మందులకు 12 శాతం, 5 శాతం జీఎస్టీ ఉంది. ఈ విభాగాల్లో జీఎస్టీని జీరోగా ప్రభుత్వం ప్రకటించింది. ఆయా రకాల మందులకు (మిగతా 6వ పేజీలో)

ప్రచారానికే పరిమితం

జీఎస్టీ తగ్గింపు ప్రచారం ఓ పండుగలా ప్రభుత్వాలు నిర్వహిస్తున్నా వాటి ఫలాలు ఇంకా వినియోగదారులకు అందుబాటులోకి రాలేదు. ఒక్కొక్క కుటుంబానికి అంత.. ఇంత ఆదా అయిందని అధికారులు ప్రచారం చేస్తున్నారే తప్ప ఆచరణలో కానరావడం లేదు. పాత జీఎస్టీ కింద కొనుగోలు చేసిన మందుల నిల్వలు పూర్తిగా విక్రయించి కొత్త జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత మందులు కొనుగులు చేసే వరకు వ్యాపారులు పాత ఎంఆర్‌పీ ప్రకారమే విక్రయించనున్నారు. అయితే కొత్త జీఎస్టీ ప్రకారం మందుల విక్రయాలు జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, మందుల ధరలు తగ్గించాలని రోగులు కోరుతున్నారు.

250 సెల్‌ఫోన్లు రికవరీ.. అప్పగింత

- బాధితులకు అందజేసిన ఎస్పీ వకుల్‌జిందాల్

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజలు అజాగ్రత్త వల్లనో.. నిర్లక్ష్యం కారణంగా లేదంటే చోరీ ద్వారానో ఇటీవల కాలంలో పోగొట్టుకున్న రూ.50 లక్షల విలువైన 250 సెల్‌ఫోన్లు రికవరీ చేసినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితులకు ఆయా సెల్‌ఫోన్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో సుమారు 6 కోట్ల 82 లక్షల విలువైన మూడు వేల 414 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు తెలిపారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ సహాయ నంబరు 1930కి ఫిర్యాదు చేస్తే వాటిని రికవరీ చేయవచ్చన్నారు. మొబైల్ అపహరణకు గురైన వెంటనే పోలీస్ హెల్ప్‌లైన్ నంబరు 8688831574 లేదంటే సీఈఐఆర్ వెబ్సైట్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదుల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, సెల్‌ఫోన్లను గుర్తించి బాధితులకు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఆర్థిక లావాదేవీలు ఎక్కువగా సెల్‌ఫోన్ నుంచి చేస్తున్నందున సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సైబర్ కాల్స్‌కు భయపడకుండా వాటిని బ్లాక్ చేసి దగ్గరలోని పోలీస్‌స్టేషన్ గాని లేదా జాతీయ సైబర్ భద్రత టోల్ ఫ్రీ నెంబరు 1930కు, డయల్ 112కి సమాచారాన్ని ఇవ్వాలన్నారు. సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడంలో కృషి చేసిన ఐటీ కోర్ సీఐ నిషార్‌బాష, హెడ్ కానిస్టేబుల్ కిశోర్, కానిస్టేబుళ్లు శ్రీధర్, ఇమామ్ సాహెబ్, యాసిన్, అరుణ, మానస, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ కరీముల్లా తదితరులను ఎస్పీ అభినందించారు.



ఫోన్‌లను పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్, ఐటీ కోర్ సీఐ నిసార్ బాషా



తనిఖీలు చేస్తున్న అధికారులు

కల్తీ ఆవు నెయ్యి తయారీ కేంద్రంపై ఫుడ్ సేఫ్టీ బృందం దాడి

చేబ్రోలు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కల్తీ ఆవు నెయ్యి తయారీ కేంద్రంపై గుంటూరు జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడి చేశారు. చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెంలో నకిలీ నెయ్యి తయారీ జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు చేబ్రోలు ఎస్సై వీరనారాయణ, ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో కలసి మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భం గా సుమారు 200 నుంచి 500 కిలోల వరకు నెయ్యి గోదాంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నకిలీ నెయ్యిని ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాల్లో విక్రయిస్తున్నట్లు తెలిసిందని అధికారులు తెలిపారు. నెయ్యి శాంపిల్స్‌ను సేకరించి హైదరాబాద్‌లోని ఆహార భద్రతా ప్రయోగశాలకు పంపిస్తున్నట్లు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శాంపిల్ నివేదిక ఆధారంగా తుది చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. గోదాంను సీజ్ చేసినట్లు వెల్లడించారు.

నీటి సరఫరాలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ అన్సారియా హెచ్చరిక

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశించారు. ప్రజా ఆరోగ్య, గ్రామీణ నీటి సరఫరా, వైద్య ఆరోగ్య, సంక్షేమ శాఖలపై మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగు నీటి సరఫరా, పర్యవేక్షణలో అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. వివిధ దశల్లో చేపట్టాల్సిన పరీక్షలు నిర్వహించకపోయినా, పైప్‌లైన్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా ప్రజాఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. అధికారులు, సిబ్బంది తమ దీర్ఘకాలిక అనుభవంతో ప్రజలకు మంచి జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై ఎటువంటి సంఘటనలు రాకూడదని స్పష్టం చేశారు. తాగునీటి నమూనాల సేకరణ, పరీక్షలు, ఫలితాలు, ఇతర నివేదికలు నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలు వారి పరిధిలోని వసతి గృహాల వద్ద తాగునీటి పరీక్షలు నిర్వహించాలన్నారు. సమావేశంలో ప్రజా ఆరోగ్యశాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస్, సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కల్యాణచక్రవర్తి, వైద్య ఆరోగ్య శాఖ ప్రాంతీయ సంచాలకురాలు శోభారాణి, డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, డీపీవో బీవీ నాగసాయికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ చెన్నయ్య, బీసీ సంక్షేమశాఖ ఉప సంచాలకులు మయూరి, దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకులు డీ దుర్గాబాయి, తదితరులు పాల్గొన్నారు.



బాణసంచా దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

బాణసంచా గోదాముల్లో తనిఖీలు

మంగళగిరి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి పట్టణ, మండల పరిధిలోని పలు బాణసంచా గోదాముల్లో జిల్లా స్థాయి అధికారుల బృందం మంగళవారం తనిఖీలు చేపట్టింది. ఆయా గోదాములు, దుకాణాల్లో భద్రతా ప్రమాణాలు, నిల్వలు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనుమతి పత్రాలను పరిశీలించారు. తనిఖీల్లో డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి, ఫైర్ డీఎస్పీ కే.శ్రీనివాసరెడ్డి, నార్త్ సబ్‌డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ, మంగళగిరి అగ్నిమాపక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దారు దినేష్ రాఘవేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు. మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ రూరల్ పరిధిలోని బాణసంచా దుకాణాలను తనిఖీ చేసి అనుమతి పత్రాలను పరిశీలించారు.

సీసీఐ కేంద్రాలుగా ఏఎంసీలు

- దళారులు కనిపిస్తే క్రిమినల్ యాక్షన్
- జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఏఎంసీలను సీసీఐ సెంటర్లుగా నోటిఫై చేసినట్లు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి మంగళవారం ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలో గుంటూరు, ఫిరంగిపురం, తాడికొండ, ప్రత్తిపాడు ఏఎంసీలను సీసీఐ కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేశామన్నారు. పత్తి రైతులు అందరూ పేర్లను వారికి సమీపంలో ఉన్న ఏదైనా రైతు సేవా కేంద్రంలో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఆ తర్వాత నోటిఫై చేసిన జిన్నింగ్ మిల్లుకు తీసుకువెళ్లి పత్తిని ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ.8110 క్వింటాల్‌కు అమ్ముకోవచ్చన్నారు. మధ్యవర్తులు/దళారుల వద్దకు రైతులు ఎవ్వరూ వెళ్లకుండా నాణ్యమైన పత్తిని నోటిఫై చేసిన జిన్నింగ్ మిల్లులో విక్రయించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. నోటిఫై చేసిన జిన్నింగ్ మిల్లులు మార్కెట్ యార్డుల వద్దకు ఎవరైనా మధ్యవర్తులు/దళారులు వస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. సమావేశంలో మార్కెటింగ్ గుంటూరు ఏడీ సత్యనారాయణచౌదరి, వ్యవసాయ శాఖ నుంచి సుజాత, రవాణాశాఖాధికారి శ్రీహరి, సీసీఐ బ్రాంచ్ మేనేజర్ రాజేంద్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పుట్టిన రోజుకు వస్తానని..శవమై వచ్చావా

- తేజ ఒక్కసారి కళ్లు తెరిచి మమ్మల్ని చూడు
- కన్నీరు మున్నీరుగా విలపించిన కుటుంబ సభ్యులు
- సైనిక విన్యాసాల్లో అశువులు బాసిన గుంటూరు వాసి
- సంగడిగుంటలోని స్వగృహానికి చేరిన మేజర్ పార్థీవదేహం

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పుట్టిన రోజుకు వస్తానని చెప్పి ఇలా శవమై వచ్చావా.. ఒకసారి కళ్లు తెరువు.. మమ్మల్ని చూడు అంటూ వృద్ధాప్యంలోని ఆ తండ్రి కన్నీటి వేదన ప్రతీ ఒక్కరిని విషాదంలో నింపింది. అన్నా... నన్ను కూడా సైన్యంలోకి తీసు కెళతానని చెప్పి నువ్వే పైలోకాలకు వెళ్లిపోయావా అం టూ విలపిస్తున్న తేజ సోదరుడ్ని ఎవరూ ఓదార్చలేక పోతున్నారు. మంగళవారం రాజస్థాన్‌లోని సైనిక శిబిరం లో యుద్ధ విన్యాసాలు చేస్తూ గుంటూరులోని సంగడి గుంటకు చెందిన మేజర్ టీఎస్ తేజ భరద్వాజ్ కన్ను మూయడం ఆయన కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నిం పింది. భరద్వాజ్ మృతి చెందాడన్న విషయం తెలిసి నప్పటి నుంచి ఆయన నివాసంలో విషాదం అలు ముకున్నది. పరామర్శలకు వస్తున్న బంధువులు, స్థాని కులు, స్నేహితులను చూసి కుటుంబసభ్యులు మరింత దుఃఖసాగరంలో మునిగిపోయారు. రాత్రి 9 గంటల సమయంలో సైనిక లాంఛనాల మధ్య తేజ పార్థీవ దేహం లాంచెస్టర్ రోడ్డులోని ఆయన నివాసానికి సైనికులు తీసుకురాగా ఒక్కసారిగా రోదనలు మిన్నంటాయి. తేజ తండ్రి ఉపేంద్రకుమార్ విశ్రాంత బ్యాంకు ఉద్యోగి, తల్లి మాధవి ఉపాధ్యాయురాలు. సోదరుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. తేజ భాష్యంలో టెన్త్, శ్రీచైతన్యలో ఇంటర్‌మీడియట్, బీటెక్ విజ్ఞాన్ యూనివర్సిటీలో చదివారు. ఎన్‌సీసీ శిక్షణ కూడా పొందారు. దీంతో ఆర్మీ పరీక్ష రాసి ఎంపికయ్యారు. అంచెలంచెలుగా ఎదిగి మేజర్ స్థాయికి చేరుకున్నారు. పదేళ్ల నుంచి ఆర్మీలో పని చేస్తున్న భరద్వాజ్ అనేక మెడల్స్ పొందారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్‌లోనూ భరద్వాజ్ మెషిన్ ఆపరేషన్‌లో చురుగ్గా పాల్గొన్నారు. వివా హం చేసుకోమని తల్లిదండ్రులు కోరగా చేసుకుంటానని చెబుతూ వచ్చారు. చివరిసారిగా ఫోన్‌లో మాట్లాడినప్పుడు డిసెంబరులో పుట్టినరోజుకు ఇంటికి వస్తానని చెప్పారు. ఆ మాటలే చివరి మాటల య్యాయని తల్లిదండ్రులు, సోదరుడు కన్నీటి పర్యంతమౌతున్నారు.



భరద్వాజ్ పార్థీవ దేహాన్ని తీసుకువస్తున్న సైనికులు

కుమారుడి చిత్రపటంతో తండ్రి ఉపేంద్ర కుమార్

నేడు అంతిమయాత్ర

భరద్వాజ్ పార్థీవదేహానికి సైనిక లాంఛనాలతో బుధవారం అంతిమయాత్ర జరగనున్నది. ప్రజల సందర్శన అనంతరం ఉదయం 9 గంటలకు మిలిటరీ సెరిమోని ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో శ్రీనివాసరావుపేటలోని కైలాసభూమిలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

పత్తి కొనుగోళ్లకు సీసీఐ సిద్ధం

- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అన్సారియా
- తేమ 15 శాతానికి పెంచాలని కోరిన రైతులు

గుంటూరు, గుంటూరు(తూర్పు), అక్టో బరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రైతుల కు ఇబ్బంది లేకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. మంగళ వారం వట్టిచెరుకూరు మండలం కుర్నూ తల గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోలుకు నోటిఫై చేసిన గాయత్రి కాటన్ ప్రెస్సింగ్ మిల్లు వద్ద ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. అంతకుముందు మిల్లు సమీపంలో సాగులో ఉన్న పత్తి పంటను పరిశీలించి రైతులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. రెండు, మూడు వారాల్లో పత్తి మొదటి కోతకు తీస్తామని రైతులు కలెక్టర్‌కు తెలిపారు. వాతావరణ పరిస్థితుల వల్ల ప్రస్తుతం తేమ శాతం ఎక్కువగా ఉంటుందని సీసీఐ నిర్దేశించిన 6.5 శాతాన్ని 15 శాతానికి పెంచేలా చర్య లు తీసుకోవాలని కలెక్టర్‌ను రైతులు కోరారు.

విద్యుత్ చార్జీల భారం తగ్గించాలి

కాటన్ మిల్లుల నిర్వాహకులు కలెక్టర్‌తో మాట్లాడుతూ జిన్నింగ్ మిల్లులకు విద్యుత్ చార్జీలు తగ్గించాలని, తెలంగాణ నుంచి తీసుకువచ్చే పత్తికి మార్కెట్ సెస్ రాయితీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెటింగ్ ఏడీ సత్యనారాయణచౌదరి, తహసిల్దారు క్షమారాణి, ఏవో చందోలు సునీత, తదితరులు పాల్గొన్నారు.



కుర్నూతలలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తోన్న కలెక్టర్ అన్సారియా

ధాన్యం కొనుగోలులో పారదర్శకత ఉండాలి

జిల్లాలో ధాన్యం కొనుగోలు పూర్తి పారదర్శకతతో చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం సేకరణపై కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు ప్రారంభమయ్యే ముందే గోనె సంచులు, రవాణా వాహనాలు సిద్ధంగా ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రవాణాలో ఆలస్యం, చెల్లింపుల్లో జాప్యం, నాణ్యత వంటి వివాదాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గత ఖరీఫ్‌లో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా ముందుగానే అవసరమైన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లయీస్ జిల్లా మేనేజర్ కే.తులసి కలెక్టర్‌కు తెలిపారు.

గూగుల్ టెక్ సంస్థ రావడం శుభపరిణామం

● ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం రాష్ట్రానికి శుభపరిణామమని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను ఏ విధంగా అభివృద్ధి చేశారో ఇప్పుడు విశాఖకు గూగుల్‌ను తీసుకొచ్చి రాష్ట్ర ముఖచిత్రాన్నే మార్చనున్నారని కొనియాడారు. రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని, పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ఆయన సమర్థవంతమైన నాయకత్వానికి తార్కాణమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులు కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో వచ్చిన పెట్టుబడులే అధికంగా ఉన్నాయన్నారు. రాష్ట్రానికి రూ. 11.20 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని చెప్పారు. గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయని యరపతినేని పేర్కొన్నారు.

శివాలయంలో బంగారం మాయంపై విచారణ

● ఆలయ అధికారి, అర్చకులతో ఆర్‌జేసీ సమావేశం

పెదకాకాని, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో బంగారం మాయంపై రాష్ట్ర దేవాదాయశాఖ తిరుపతి రీజినల్ జాయింట్ కమిషనర్ (ఆర్‌జేసీ) చంద్రశేఖర్ ఆజాద్ విచారణ జరిపారు. మంగళవారం పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చిన ఆయన తొలుత ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్‌తో సమావేశమయ్యారు. ఆలయంలో అమ్మవారి వడ్డాణానికి సంబంధించి తగ్గిన బంగారం, మాయమైపోయిన బంగారపు వస్తువులు మొత్తం బరువు 30 గ్రాములు ఉంటుందని ఆయనకు తెలియజేశారు. దీంతో ఆర్‌జేసీ ఆలయ అర్చకులను పిలిపించి ఎలా జరిగిందని ప్రశ్నించారు. బాధ్యతగా ఉండాలని, అమ్మవారి బంగారు ఆభరణాలు మాయమైపోతుంటే మీరేం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఘటన ఆగస్టులో వెలుగు చూస్తే ఇప్పటివరకు ఎందుకు కనుక్కోలేదని, దీనిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాలని డీసీ లీలాకుమార్‌కు ఆదేశించారు. కొందరు అర్చకులు బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారని ఆర్‌జేసీ పరిశీలనలో తేలింది. దీంతో ఆయన సమగ్ర విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిసింది.

కాల్ బాయ్ వ్యాపారం ముసుగులో సైబర్ నేరాలు

● అమ్మాయి ఫొటోతో ఫేస్‌బుక్ ఖాతా
● రైస్ మిల్ నిర్వాహకుడిని బెదిరించి రూ.కోటి కాజేత
● సంపాదించినదంతా క్రికెట్ బెట్టింగ్‌లో సమర్పణ

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కాల్ బాయ్ వ్యాపారం ముసుగులో సైబర్ నేరాలకు పాల్పడుతోన్న బాపట్ల జిల్లా ఇంకొల్లుకు చెందిన చోడ చైతన్య కృష్ణ పవన్ (27) అనే నిందితుడిని పట్టాభిపురం పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు మంగళవారం గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వకుల్ జిందాల్ నిందితుడిని మీడియా ఎదుట హాజరుపరచి వివరాలు వెల్లడించారు. గుంటూరులోని ఎస్‌వీఎన్ కాలనీకి చెందిన ఓ రైస్‌మిల్ నిర్వాహకుడికి ఆరు నెలల కిందట ఫేస్‌బుక్ మెసెంజర్‌లో శైలజ మార్ని పేరుతో నిందితుడు హాయ్ అని మెసేజ్ పెట్టాడు. కాల్ బాయ్‌గా వెళ్తే డబ్బులు వస్తాయని నిందితుడు చెప్పగా అందుకు బాధితుడు తన వయసు 68 సంవత్సరాలని, తనకు ఇష్టం లేదని స్పందించాడు. చివరకు బాధితునితో మాటలు కలిపి అతని పూర్తి వివరాలు తెలుసుకున్నాడు. కొద్దిరోజుల తర్వాత వేరే నంబర్‌తో ఫోన్లు చేసి తాము పోలీసులమనీ, నువ్వు మహిళలతో అసభ్యంగా చాట్ చేస్తున్నట్లు నీ మీద కేసు నమోదయిందని చెప్పాడు. కేసు నుంచి తప్పించడానికి డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని బెదిరించాడు. అలాగే మరో నంబర్‌తో బాధితుడుకి ఫోన్ చేసి తాము ఆదాయపన్నుశాఖ అధికారులమని, రైస్ మిల్లుపై రైడ్ చేయడానికి వస్తున్నామని చెప్పాడు. రైడ్ చేయకుండా ఉండాలంటే డబ్బులివ్వాలని బెదిరించాడు. ఇలా బెదిరించి అనేక దఫాలుగా బాధితుడిని భయపెట్టి రూ.కోటి వరకు కాజేశాడు. బాధితుడు పోలీసులను ఆశ్రయించగా సాంకేతిక ఆధారాలతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అతడి వద్ద నుంచి ఐ ఫోన్‌తో సహా రెండు సెల్ ఫోన్‌లు, నాలుగు సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. కాగా బాధితుడు కొట్టేసిన నగదును ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పోగొట్టాడని చెప్పారు. బీహార్, యూపీ తదితర రాష్ట్రాల్లో అమాయకుల పేరుతో తప్పుడు ఖాతాలు సృష్టించి క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నారని, వాటిపై కూడా దృష్టి సారించి సొత్తు రికవరీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చిన సందేశాలు, స్నేహ అభ్యర్థనలు మొదలైన వాటికి స్పందించవద్దని ఎస్పీ సూచించారు. ఏదైనా అనుమానంగా ఉన్నా, ఎవరైనా బెదిరింపులకు పాల్పడుతున్నా వెంటనే దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌లో గానీ, డయల్ 112 లేదా 1930 నంబర్లకు గానీ సంప్రదించాలని ఎస్పీ సూచించారు. నిందితుడిని అరెస్ట్ చేయడంలో కృషి చేసిన పట్టాభిపురం సీఐ గంగా.వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్, ట్రైనీ ఎస్సై ప్రదీప్, హెడ్ కానిస్టేబుల్ ప్రసాదరావును, ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా, హెడ్ కానిస్టేబుల్ రాజా కిషోర్‌ను ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించి వారికి ప్రశంసాపత్రాలు అందించారు.


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

ఏవోలు సిబ్బందికి మార్గదర్శకంగా ఉండాలి

● జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా
● ఉమ్మడి జిల్లాలో 11 మందికి పదోన్నతులు


ఏవోగా పదోన్నతి పొందిన కూచిపూడి మోహనరావుకు ఉత్తర్వులు అందజేస్తున్న జడ్పీ చైర్ పర్సన్ క్రిస్టీనా, సీఈవో జ్యోతి బసు, డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ

గుంటూరు సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్‌లో పనిచేస్తున్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో)లు కింది స్థాయి సిబ్బందికి మార్గదర్శకంగా ఉండాలని జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా అన్నారు. సమయపాలన పాటించటంతో పాటు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు. మంగళవారం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ పరిధిలోని 11 మంది సీనియర్ అసిస్టెంట్‌లకు ఏవోలుగా ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీనియర్ అసిస్టెంట్‌లకు ఏవోగా పదోన్నతి అంటే మరింత బాధ్యత పెరిగినట్లేనన్నారు. అనంతరం జిల్లా పరిషత్ సీఈవో వీర్ల జ్యోతి బసు మాట్లాడుతూ ఏవోలు అవసరమయితే ఎంపీడీవో బాధ్యతలు కూడా నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ మాట్లాడుతూ ఏవోలు మండల పరిషత్‌పై పట్టు సాధించాలని, లేకుంటే కిందిస్థాయి సిబ్బంది మాట వినరన్నారు. అనంతరం 11 మంది సీనియర్ అసిస్టెంట్‌లకు ఏవోలుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్ మినిస్టీరియల్ సిబ్బంది రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, కార్యదర్శి డాక్టర్ కూచిపూడి మోహన్‌రావు, అకౌంట్స్ ఆఫీసర్ శామ్యూ ల్‌పాల్, ఏవోలు పూర్ణ చంద్రా రెడ్డి, రాజా రత్నం, మల్లేశ్వరరావు, సీసీ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

30 మందికి డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో మరో 30 మంది సీనియర్ అసిస్టెంట్‌లకు డిప్యూటీ ఎంపీ డీవోలుగా పదోన్నతి లభించే అవకాశం కనిపిస్తోంది. ఈ ప్రక్రియను ఈ నెల 17 నాటికి పూర్తిచేయాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశించడంతో అర్హులైన వారి జాబితాను జిల్లా అధికారులు సిద్ధం చేస్తున్నారు.

ఆడవాళ్లందరూ తాగుబోతులే..!

● వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా వివాదాస్పద వ్యాఖ్యలు

వినుకొండ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): "ఆడవాళ్లందరూ మందు తాగుతూ వారి ప్రవర్తనను ప్రపంచానికి తెలియజేస్తున్నారు. ప్రజలూ తెలుసుకుంటున్నారు."అంటూ వినుకొండ వైసీపీ మాజీఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. నకిలీ మద్యాన్ని అరికట్టాలంటూ వైసీపీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం వినుకొండలో ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ విధంగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. బొల్లా మహిళలను తాగుబోతులంటూ కించపరచడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళలపై దిగజారుడు వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటని ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. బ్రహ్మనాయుడు వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని ఆయన తక్షణమే మహిళాలోకానికి క్షమాపణ చెప్పాలని, లేకుంటే మహిళా కమిషన్ విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. బొల్లా బ్రహ్మనాయుడి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం టీడీపీ నాయకులు, మహిళలు వినుకొండలో నిరసన వ్యక్తం చేశారు. బొల్లా బ్రహ్మనాయుడి ఫ్లెక్సీకి చెప్పుల దండ వేసి, ఆయనకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి పెద్దఎత్తున నినదించారు. మహిళల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బొల్లాను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్రహ్మనాయుడు తన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ షకీలా, తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు, బీజేపీ మహిళా నాయకులు పాల్గొన్నారు.


బొల్లా బ్రహ్మనాయుడు ఫ్లెక్సీకి చెప్పులు దండ వేసి నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

తెనాలిలో పట్టపగలు దారుణ హత్య

● మాస్క్‌తో స్కూటీపై వచ్చి కత్తితో దాడి చేసి పరార్
● కుటుంబ కలహాలే కారణమని పోలీసుల అనుమానం
● నిందితుడి కోసం గాలింపు


సంఘటన జరిగినప్రదేశం (ఇన్‌సెట్లో) మృతుడు తిరుపతిరావు (ఫైల్‌ఫొటో)

తెనాలి క్రైం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): తెనాలిలోని చెంచుపేటలో పట్టపగలే దారుణ హత్య జరిగింది. కొబ్బరికాయల కత్తితో జూటూరి తిరుపతిరావు అలియాస్ బుజ్జి (60) అనే వ్యక్తిని దారుణంగా నరికి చంపాడో దుండగుడు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తు న్నారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం, అమృతలూరు మండలం కోరుతాడిపర్రు గ్రామానికి చెందిన జూటూరి తిరుపతిరావు అలియాస్ బుజ్జి కొన్ని రోజులుగా చెంచుపేటలోని తన పెద్ద కుమార్తె ఇంటి వద్ద ఉంటున్నారు. గ్రామంలో 10 ఎకరాలకు పైగా కౌలుకు భూమి తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే తిరుపతిరావు, పెదపూడి కో-ఆపరేటివ్ సొసైటీలో డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయనకు భార్య ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. మంగళవారం ఉదయం పెద్ద కుమార్తె దుర్గ ఇంటి నుంచి టిఫిన్ తినడానికి బయటకు వచ్చిన తిరుపతిరావును స్కూటీపై మాస్క్ ధరించి వచ్చిన ఓ వ్యక్తి కొబ్బరికాయల కత్తితో నరికి పారిపోయాడు. పట్టపగలు రద్దీగా ఉన్న చోట హత్యకు పాల్పడటంతో ఆ ప్రాంతంలో ఉన్నవారు నిర్ఘాంతపోయారు. సమాచారం అందుకున్న డీఎస్పీ జనార్ధనరావు, సీఐ సాంబశివరావు, పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి స్కూటీపై వెళుతున్న అనుమానాస్పద వ్యక్తిని గుర్తించారు. హతుని బంధువైన గండికోట వెంకటసుబ్బారావు పోలికలు ఉన్న వ్యక్తిగా బంధువులు అనుమానం వ్యక్తం చేశారు. నిందితుడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

56,332 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 57,430 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 56,332 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 13,955 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9800	12500
334	10000	15200	ఏసీ కామన్ వెరైటీ		
నెంబరు. 5	10000	14200	334	10500	15000
273	10500	14000	నెంబరు. 5	10000	14500
341	10000	15500	341	10000	15600
4884	----	----	4884	10000	14000
సూపర్ 10	----	----	సూపర్ 10	10000	14500
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15200	తేజ	10000	15000
షార్క్-1	-----	----	బ్యాడిగి	10000	15500
బ్యాడిగి	10500	15800	దేవనూరు డీలక్స్	10500	14700
దేవనూరు డీలక్స్	10000	14800	తాలుకాయలు	5000	8000

గూగుల్‌తో ఒప్పందం కొత్త మైలురాయి : కొమ్మాలపాటి

నరసరావుపేట టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గూగుల్‌తో కుదుర్చుకున్న ఎంవోయూ రాష్ట్ర సాంకేతిక అభివృద్ధిలో కొత్త మైలరాయిగా నిలుస్తుందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేశ్ దూరదృష్టి వల్లే ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రం వైపు అడుగులు వేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గూగుల్ భాగస్వామ్యంతో రాష్ట్ర యువతకు ఐటీ రంగంలో వేలాదిగా ఉద్యోగాలు వస్తాయని అన్నారు. విశాఖ, అమరావతి, తిరుపతి, కర్నూలు వంటి నగరాలు ఐటీ హబ్బులుగా మారేందుకు ఇది దోహదం చేస్తుందన్నారు. ప్రపంచస్థాయి సాంకేతిక శిక్షణ కేంద్రాలు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సెక్యూరిటి రంగాలలో శిక్షణా అవకాశాలు ఏర్పడతాయని వివరించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ యువతకు గ్లోబల్ స్థాయి పోటీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని అన్నారు. ఈ ఒప్పందం ద్వారా ప్రతి గ్రామానికి డిజిటల్ సదుపాయాలు విస్తరించనున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టెక్ హబ్‌గా మారే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ప్రగతికి తోడ్పడాలని కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపునిచ్చారు.

ఐటీఐ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు (విద్య) అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రవేశం కోసం ఐదవ విడత దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సహాయ సంచాలకులు బీఎస్ఎస్ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 16వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 17వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు 10వ తరగతి మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం, టీసీ, ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఫోన్ నంబర్, నివాస అడ్రస్ తదితర వివరాలతో కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. ఐటిఐ.జీవోవీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలు కోసం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఐటీఐ కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

గూగుల్ డేటా సెంటర్‌తో కొత్త అధ్యాయం

● యువతకు ప్రపంచస్థాయిలో ఉద్యోగావకాశాలు ● చీఫ్ విప్ జీవీ

వినుకొండ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): విశాఖ కేంద్రంగా రూ.87,250 కోట్లతో గూగుల్ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్‌తో రాష్ట్రాభివృద్ధిలో కొత్త అధ్యాయం మొదలైందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గూగుల్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖను ఎంపిక చేసుకోవడం హర్షణీయమని పేర్కొన్నారు. ఇది కూటమి ప్రభుత్వానికి, రాష్ట్రానికి లభిస్తున్న గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం వినుకొండలో విలేకరులతో జీవీ మాట్లాడుతూ బ్రాండ్ ఏపీకి పెట్టుబడిదారులే ప్రచారకర్తలన్న విషయాన్ని సీఎం చంద్రబాబు మరోసారి నిజం చేసి చూపించారన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్, యాక్సెంచర్, సిఫీ, సత్వా, డబ్ల్యూఎన్ఎస్ లాంటి ప్రముఖ సంస్థలతో విశాఖ రూపురేఖలు మారబోతున్నాయని తెలిపారు. గూగుల్ డేటా సెంటర్ ద్వారా రాష్ట్రంలో కొత్త అధ్యాయం మొదలైందని, యువతకు పెద్దసంఖ్యలో ఉద్యోగావకాశాలు, భారీ పెట్టుబడులు, అత్యాధునిక టెక్నాలజీతో వ్యాపార వాతావరణం ఏర్పడనుందని పేర్కొన్నారు. 2029 నాటికి ఒక్క ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పారు. చంద్రబాబు, లోకేశ్ శ్రమ, సమర్థత, నిబద్ధత వల్లే గూగుల్ ఒప్పందం ద్వారా దేశ చరిత్రలోనే అతిపెద్ద సింగిల్ ఎఫ్‌డీఐ సాధించామని పేర్కొన్నారు.

నకిలీ మద్యానికి తల్లి వేరు జగనే

● ఆ వృక్షాన్ని కూకటివేళ్లతో పీకేస్తాం: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వెలుగుచూసిన కల్తీ మద్యమనే మహావృక్షానికి తల్లివేరు జగన్ అయితే దాని పిల్లవేర్లు, ప్రధాన కొమ్మలు వైసీపీ నేతలు, వారికి సహకరించిన అధికారులని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఆ పిచ్చి వృక్షాన్ని కూకటివేళ్లతో సహా పెకలివేస్తుందని స్పష్టం చేశారు. ఏపీలో మొదలైన కల్తీమద్యం మూలాలు ఆఫ్రికా ఖండానికి చేర్చింది జగన్ క్రిమినల్ బుర్రేనని, కల్తీమద్యం ఘటనపై చంద్రబాబు నలుగురు ఐపీఎస్‌లతో సిట్ ఏర్పాటుచేసి, పాత్రధారులు, సూత్రధారుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నారని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో మల్లాది విష్ణు బార్‌లో కల్తీమద్యానికి ఆరుగురు చనిపోయారని, అయినా అతన్ని పార్టీ నుంచి జగన్ సస్పెండ్ చేయలేదని అన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కల్తీమద్యంతో కావలిలో ఐదుగురిని బలితీసుకున్నా, వందలమందిని అనారోగ్యానికి గురిచేసినా జగన్ వారిని పల్లెత్తు మాట అనలేదని పేర్కొన్నారు. తన పాలనలోనే జంగారెడ్డిగూడెంలో కల్తీసారాకు 27 మంది బలైతే, అవన్నీ సహజమరణాలని అసెంబ్లీలో కట్టుకథలు చెప్పిన వ్యక్తి జగనని విమర్శించారు. దొంగ ప్రమాణాలు, బెదిరింపులతో చేసిన తప్పులు ఒప్పుకావనే నిజాన్ని వైసీపీనేత జోగి రమేశ్ గ్రహించాలని హితవు పలికారు.

19న త్రిపురనేని రామస్వామి చౌదరి పురస్కార సభ


ఆహ్వానపత్రికలను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తదితరులు

గుంటూరు (తూర్పు), అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి పురస్కార ప్రదాన సభను ఈ నెల 19న నిర్వహించనున్నట్టు మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తెలిపారు. గుంటూరు బ్రాడీపేటలోని యూటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం సభకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి వివరాలను వెల్లడించారు. 2025 ఏడాదికి గాను సుప్రసిద్ధ కవి, సాహితీ విమర్శకుడు డాక్టర్ కోయి కోటేశ్వరరావు, రాజకీయ, సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లుకు ఈ పురస్కారాలు అందజేయనున్నట్టు వివరించారు. ఈ సభకు ముఖ్య వక్తలుగా ప్రముఖ సాహితీ విమర్శకుడు, కవి, జి.లక్ష్మీనరసయ్య, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ పీవీ రమేశ్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తదితరులు పాల్గొంటారని లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మూకిరి సుధ, కైలా జయసుధ, బి.విల్సన్ పాల్గొన్నారు.

ఔషధాలకు అమలేది!

(5వ పేజీ తరువాయి)

10.72 శాతం, 4.77 శాతం జీఎస్‌టీ తగ్గింది.

జీఎస్‌టీ తగ్గకముందు కొన్నవి ఉండటంతోనే: దుకాణదారులు

హోల్‌సేల్, రిటైల్ మందుల షాపుల వారు జీఎస్‌టీ తగ్గక ముందే మందులు కొనుగోలు చేశారు. ఆ నిల్వలు వ్యాపారుల వద్ద ఉన్నాయి. ప్రభుత్వం జీఎస్‌టీ తగ్గింపును గత నెల 22 నుంచి అమల్లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే ఉన్న నిల్వలు తక్కువకు అమ్మితే తాము నష్టపోతామని వ్యాపారులు చెబుతున్నారు. అయితే ప్రభుత్వం కొత్త జీఎస్‌టీని అమలు చేయాల్సిందేనని ప్రకటించింది. మందుల కంపెనీలు జీఎస్‌టీ మారకముందు వ్యాపారులకు మందుల సరఫరా చేశాయి. అయితే మందుల ధరలు తగ్గించాలంటే కొనుగోలు చేసిన నిల్వలకు నష్టాన్ని ఎవరు భరిస్తారని దుకాణదారులు ప్రశ్నిస్తున్నారు. రిటైలర్ వద్ద పాత జీఎస్‌టీపై కొనుగోలు చేసిన మందులను తగ్గించి విక్రయిస్తే తాము నష్టపోతామని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆధార్‌తోనే.. యూరియా

(5వ పేజీ తరువాయి)

పరిధిలో 215 మంది రైతులు ఉండగా గత రబీలో ఎక్కువ గా ఏ పంట సాగు చేశారన్న వివరాలు వ్యవసాయ శాఖ దగ్గర అందుబాటులో ఉన్నాయి. ఈ కేంద్రంలో యూరియాను అందు బాటులో ఉంచారు. రబీలో సాగు కోసం సన్నద్ధమైన రైతులను సేవా కేంద్రానికి పిలిపించి ఆధార్ అనుసంధానం, ఓటీపీ వస్తున్న తీరు, యాప్ పని చేస్తున్న విధానంపై అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నారు. అంతేకాక రైతుల నుంచి కూడా అభిప్రాయాలు సేకరిస్తున్నారు. పెదకాకానిలో ఈ విధానం విజయవంతం అయితే వచ్చే ఖరీఫ్‌కి రాష్ట్ర వ్యాప్తంగా ఇదే విధానం ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	123, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

గుంటూరు సిటీ వార్తలు

గూగుల్‌తో ఒప్పందం సువర్ణ అధ్యాయం

● తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్


తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకై రాష్ట్ర ప్రభుత్వం గూగుల్‌తో చేసుకున్న ఒప్పందంతో సువర్ణాధ్యాయం మొదలైందని తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ దార్శనికతకు నిదర్శనం గూగుల్‌తో ఒప్పందమని అన్నారు. దేశంలోనే తొలి ఏఐ హబ్‌ను విశాఖలో ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమని చెప్పారు. 15 బిలియన్ డాలర్ల పారిశ్రామిక ఒప్పందం జరగడం దేశంలో ఇదే ప్రథమమని తెలిపారు. ఈ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా ప్రత్యక్ష్యంగా, పరోక్షంగా 1.88 లక్షల ఉద్యోగాలు రానున్నాయని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా పాలన సాగుతోందని స్పష్టం చేశారు. డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవడమే కాకుండా విద్యా, వైద్య రంగాలు బలపడనున్నాయని తెలిపారు. సబ్ సీ సెంటర్‌ను అంతర్జాతీయ సంస్థలకు అనుసంధానం చేయడం ద్వారా విశాఖపట్నానికి మంచి పేరు రానుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 2028- 32 నుంచి రాష్ట్ర స్థూల ఉత్పత్తికి ఏటా రూ.10,518 కోట్లు సమకూరుతుందన్నారు.

విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఓ మైలురాయి

● మన్నవ మోహనకృష్ణ


సీఎం చంద్రబాబుతో మన్నవ మోహనకృష్ణ

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడం శుభపరిణామమని, ఈ సెంటర్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య జరిగిన చారిత్రాత్మక ఒప్పందం హర్షణీయమని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. ఒప్పందం జరిగిన సందర్భంగా మంగళవారం సాయంత్రం ఆయన సీఎం చంద్రబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖపట్నానికి తీసుకురావడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేశ్‌ల కృషి ప్రశంసనీయమన్నారు. రాబోయే రోజుల్లో గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా విశాఖ ఉండబోతుందని, విశాఖ నుంచి 12 దేశాలతో సబ్ సీ-కేబుల్ విధానం ద్వారా అనుసంధానం అవుతాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 16 నెలల్లో ఏపీకి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగిందని మోహనకృష్ణ వివరించారు.

వైసీపీ నేతల దౌర్జన్యంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు

● వినతులు స్వీకరించిన ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా వైసీపీ నేతల దౌర్జన్యాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) లిమిటెడ్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. తన ఇంటిని వైసీపీ నాయకులు 2023లో కూలదోసి, 5 సెంట్ల స్థలాన్ని లాక్కొని భార్య, పిల్లలను వీధిపాలు చేశారని అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లి మండలం మజరా బాలినాయినిపల్లి గ్రామానికి చెందిన రఘు ఫిర్యాదు చేశారు. గత పంచాయతీ ఎన్నికలలో టీడీపీ తరఫున పోటీ చేసినందుకు వైసీపీ అనుచరులు కక్షతో తమ ఇంటికి వెళ్లే దారిని పూర్తిగా మూసివేశారని ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం రామపురం గ్రామానికి చెందిన సురేష్ బాబు ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణ చర్యలకు మోహనకృష్ణ ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పబ్లిక్ గ్రీవెన్స్


వినతిపత్రాలు స్వీకరిస్తున్న వడ్రాణం హరిబాబు

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే టీడీపీ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల విభాగాన్ని చేపట్టినట్లు డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు తెలిపారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సూచనల మేరకు మంగళగిరిలోనున్న టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణతో కలిసి హరిబాబునాయుడు మంగళవారం ప్రజలు, కార్యకర్తల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. హరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరిగేలా సీఎం చంద్రబాబు అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు.

దొంగే దొంగ అని అరిచినట్టుగా వైసీపీ నేతల తీరు

● జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె ఎద్దేవా

గుంటూరు మెడికల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కల్తీ మద్యం విషయంలో వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మండిపడ్డారు. లాడ్జి కూడలిలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్ కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేయాలనే దురుద్దేశంతోనే ఆయన సన్నిహితుడైన జనార్దన్‌రావు చేత మద్యం తయారు చేయించి, వారే ఎక్సైజ్ డిపార్టుమెంట్ వారికి పట్టించి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కుటిల ప్రయత్నం చేశారని గాదె ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం విక్రయాల్లో జరిగిన రూ.వేల కోట్లు అవినీతి స్కామ్‌లో ఇప్పటికే కొంతమంది అరెస్టు అయ్యారని, ఇంకొంత మంది అరెస్టు అవ్వాల్సి ఉందని ఆయన తెలిపారు. సమావేశంలో జనసేన కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, పార్టీ నాయకులు అడపా మాణిక్యాలరావు, శిఖా బాలు, చట్టాల త్రినాథ్, పాపాబత్తిన లింగేశ్వరరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న గాదె వెంకటేశ్వరరావు

కార్డియో పల్మనరీ రీసక్సిటేషన్‌పై అవగాహన ఉండాలి

గుంటూరు మెడికల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అత్యవసర పరిస్థితుల్లో మన తోటి వారి ప్రాణాలు కాపాడే విధానమే 'కార్డియో పల్మనరీ రీసక్సిటేషన్' (సీపీఆర్) అని జిల్లా ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సీపీఆర్ అవగాహన వారోత్సవాలలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బండ్లమూడి హనుమాయమ్మ డిగ్రీ మహిళా కళాశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బండ్లమూడి హనుమాయమ్మ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కౌసల్యాదేవి మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. టీజేపీఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కామేశ్వరరావు, అధ్యాపకులు పద్మజ, రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణారెడ్డి పాల్గొన్నారు

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి

గుంటూరు(తూర్పు), అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, జేఎల్ఎం గ్రేడ్ -2 సమస్యల పరిష్కారం కోసం బుధవారం నుంచి తలపెట్టిన నిరవధిక సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ విద్యుత్ ప్రగుల్ కమిటీ జిల్లా ఛైర్మన్ దాసరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. పాత గుంటూరులోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు దండా లక్ష్మీనారాయణ, సీహెచ్ నాగ బ్రహ్మాచారి, బి.లక్ష్మణరావు, వై.నేతాజీ, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అనధికార బాణసంచా నిల్వలు ఉండరాదు

● కలెక్టర్ అన్సారియా ఆదేశాలు

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అనధికార బాణసంచా నిల్వలు ఉండరాదు. అలానే అనుమతి లేని విక్రయాలు జరపరాదని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా నిల్వలు, విక్రయాలపై సంబంధిత అధికారులతో మంగళవారం ఆమె కలెక్టరేట్ నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో బాణాసంచా తయారీ, విక్రయాలు, నిల్వలు, రవాణ తదితర సందర్భాల్లో ఎక్కడా ఎటువంటి దుర్ఘటనలు, అవాంఛిత సంఘటనలు జరగరాదని స్పష్టం చేశారు. అనధికార బాణాసంచా తయారీ, విక్రయాలు, నిల్వలు, రవాణ గుర్తిస్తే వాటిని సీజ్ చేయాలని ఆదేశించారు. ఈ నెల 20వ తేదీన దీపావళి పండగ సందర్భంగా తాత్కాలిక షాపులు పెట్టుకొనుటకు అనువైన ఖాళీ ప్రదేశాలను గుర్తించాలని అధికారులను ఇప్పటికే ఆదేశించడం జరిగిందన్నారు. దుకాణాల ఏర్పాటుకు 17వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని, అనుమతులు లేకుండా బాణాసంచాలు విక్రయించరాదని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా విక్రయిస్తున్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కె ఖాజావలి పాల్గొన్నారు.


టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేస్తోన్న కలెక్టర్ అన్సారియా

నకిలీ ఉద్యోగ నియామక పత్రం అందించిన ఉద్యోగి సస్పెన్షన్

● కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ కమిషనర్ సంతకం ఫోర్జరీ చేసి నకిలీ ఉద్యోగ నియామక పత్రం అందించిన రికార్డు అసిస్టెంట్ ఎస్.నాగేశ్వరరావుని సస్పెండ్ చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ జీఎంసీ సర్కిల్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించే ఎస్.నాగేశ్వరరావు కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి, విజయవాడకు చెందిన జడ సుందరరావు నుంచి రూ.4.40 లక్షలు తీసుకొని, నకిలీ ఉద్యోగ నియామక పత్రం సృష్టించడం జరిగిందన్నారు. సుందరరావు నేరుగా కమిషనర్‌కి ఫిర్యాదు చేయగా, డిప్యూటీ కమిషనర్ చేసిన విచారణలో ఎస్.నాగేశ్వరరావు కమిషనర్ సంతకం ఫోర్జరీ, నగదు తీసుకొని నకిలీ ఉద్యోగ నియామక పత్రం అందించినట్లు నిర్ధారణ జరిగిందన్నారు. విచారణ నివేదిక మేరకు నాగేశ్వరరావుని విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నామని తెలిపారు. అలాగే ఏపీసీఎంఎంఎస్‌లో పారిశుధ్య సమస్యలపై 45వ వార్డు సచివాలయం పరిధిలోని ప్రజలు చేసిన ఫిర్యాదు పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పరిష్కారం చేసినట్లు వివరాలు నమోదు చేసిన శానిటేషన్ సెక్రెటరి వై.త్యాగరాజుని విధుల నుంచి సస్పెండ్ చేశామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.

ఇంటి నిర్మాణం సులభమయ్యే అవకాశం కల్పించిన కేంద్రం

నిర్మాణ రంగ వస్తువులపై జీఎస్టీ తగ్గింపు ద్వారా సామాన్యులకు ఇంటి నిర్మాణం సులభమయ్యే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో "బిల్డింగ్ డెవలపర్స్, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్స్" అంశంపై క్రెడాయ్, నరెడ్కో, బీఏఐ సభ్యులు, బిల్డర్లు, డెవలపర్లు, కాంట్రాక్టర్లు, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ సప్లయర్లు (సిమెంట్, పెయింట్స్, ఇంటీరిర్, ఎక్స్టీరియర్), హార్డ్‌వేర్ షాపుల ఎగ్జిబిషన్ స్థానిక ఏసీ కాలేజి సెమినార్ హాల్లో జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ జీఎంసీ ఆధ్వర్యంలో నగరంలో విస్తృతంగా జీఎస్టీ తగ్గింపుపై ఈనెల 19 వరకు ప్రచారం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్ పి.సమతా, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ ప్రత్యేక అధికారి చల్లా ఓబులేసు, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ (ఇన్‌ఛార్జి) సుందర్రామిరెడ్డి, డీసీపీ సూరజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ కాంప్లెక్స్‌ను వ్యాపారులు ఖాళీ చేయాలి

రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు అనధికార హోల్‌సేల్ కూరగాయల వ్యాపారాలు చేస్తున్న అన్నపూర్ణ కాంప్లెక్స్‌లోని వ్యాపారులు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని, లేకుంటే కోర్టు ఉత్తర్వుల మేరకు బుధవారం జీఎంసీ అధికారులు సీజ్ చేస్తారని కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం స్పష్టం చేశారు. కొల్లి శారదా హోల్‌సేల్ మార్కెట్ లో మాత్రమే రైతులు తమ కూరగాయలను విక్రయించుకోవడానికి అనుమతులు ఉన్నాయని, అనుమతులు లేకుండా సర్వీస్ రహదారిలో, నిర్దేశిత అనుమతులు లేని అన్నపూర్ణ కాంప్లెక్స్‌లో వ్యాపారాలు చట్టవ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

తాగునీటికి ఎప్పటికప్పుడు క్లోరిన్ టెస్ట్ చేయాలి

నగరపాలక సంస్థ సరఫరా చేసే తాగునీటిని ఎప్పటికప్పుడు క్లోరిన్ టెస్ట్ చేయాలని, ఎక్కడైనా పైప్ లైన్ లీకులు గుర్తిస్తే తక్షణ మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ భారత్ పేట, అరండల్ పేట, అశోక్ నగర్, రెడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో పీజీఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్‌లో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను నేరుగా పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో డీఈఈ రమేష్ బాబు, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గుంటూరు ఉత్సవ్

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : సూపర్ జీఎస్టీ సూపర్‌సేవింగ్స్ గుంటూరు ఉత్సవ్‌ను ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జీఎస్టీ జాయింట్ కమిషనర్ బి.గీతామాధురి ఒక ప్రకట నలో తెలిపారు. గుంటూరు జిల్లా ఉత్సవ్‌కు ప్రత్యేకంగా లోగో తయారు చేయడం జరిగిందన్నారు. జీఎస్టీ 2.0పై వినియోగదారులకు పూర్తి అవగా హన కల్పించేందుకు ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు జిల్లా ఉత్సవ్ గుంటూరు ఏసీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. 16న ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు ఎగ్జిబిషన్, అమ్మకాలు జరుగుతాయన్నారు.

పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ 4వ తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘ నాయకులు మంగళవారం జడ్పీ సీఈఓ జ్యోతిబసును కలసి వినతి పత్రం అందించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగులకు సంబంధించిన ప్రమోషన్లు సీనియార్టీ లిస్టును రోస్టర్ పాయింట్ ప్రకారం ప్రమోషన్ల ప్రయారిటీ ప్రణాళికను తయారు చేసిన తరువాత మాత్రమే 4వ తరగతి సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వాలని, అలాగే తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు జి.రత్నకుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ బి.కోటమ్మ, జాయింట్ సెక్రెటరీ ఎస్.శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సుబ్బారావు, ఇతర మండలాల యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

16న చర్చలకు రావాలని సచివాలయ ఉద్యోగ జేఏసీలకు ప్రభుత్వం పిలుపు

గుంటూరు సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ బాట పట్టిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాలతో మరోమారు చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సన్నద్ధం అయ్యింది. ఈ నెల 16వ తేదీన చర్చలకు రావాలంటూ సచివాలయ ఉద్యోగ జేఏసీ నాయకులకు ప్రభుత్వం సమాచారం అందించింది. సచివాలయ ఉద్యోగులతో మొదటి దఫా చర్చలు అనంతరం ప్రమోషన్‌ల ప్రక్రియకు సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం మంత్రుల కమిటీ ని ఏర్పాటు చేసింది. అయితే నోషనల్ ఇంక్రిమెంట్ విషయంతో పాటు, మరికొన్ని ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగులు కోరుతున్నారు. వాటి విషయంపై చర్చించేందుకు మరోసారి ప్రభుత్వం సిద్ధపడినట్లు తెలుస్తుంది.

విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని డి 11 సెక్షన్ పరిధిలో విద్యుత్ విజిలెన్స్, ఆపరేషన్ విభాగాలు మంగళవారం తనిఖీలు నిర్వహించాయి. గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ చల్లా రమేష్ నేతృత్వంలో విజిలెన్స్ ఈఈ (డీపీఈ) ఎస్ఏ కరీమ్, గుంటూరు టౌన్-1 ఈఈ టి.శ్రీనివాసబాబు ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. మొత్తం 54 మంది అధికారులు, 174 మంది సిబ్బంది, 54 బృందాలుగా ఏర్పడి 4406 సర్వీసులు తనిఖీలు చేశారు. మొత్తం రూ.1.75 లక్షలు అపరాధ రుసుం విధించినట్లు పేర్కొన్నారు. తనిఖీల్లో డిప్యూటీ ఈఈ ఎస్.గురవయ్య, విజిలెన్స్ డిప్యూటీ ఈఈ ఎన్.మల్లికార్జునప్రసాద్, ఎస్.శ్రీనివాసరావు, కె.రవికుమార్, ఆపరేషన్ ఏఈఈ ఎస్.శ్రీనివాసరావు, శివశంకర్, కె.కోటేశ్వరరావు, ఎం.సతీష్‌కుమార్ ఉన్నారు.

ప్రజల రక్షణ, భద్రతపై ప్రత్యేక దృష్టి

● కొత్తపేట స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ


తనిఖీలు చేస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రజల రక్షణ, భద్రతకు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఆయన కొత్తపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశా రు. ముఖ్యంగా గంజాయి నిర్మూలనపై దృష్టి సారించాలన్నారు. రైల్వే పోలీసులతో సమన్వయం చేస్తూ రైల్వే స్టేషన్, పాడుబడిన గృహాలు, నిర్మానుష్య ప్రదేశాల్లో పటిష్ట నిఘా ఉంచాలన్నారు. మహిళల రక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విజిబుల్ పోలీసింగ్ ద్వారా అవాంఛనీయ సంఘటనలు నివారించాలని సూచించారు. గుంటగ్రౌండ్ సమీపంలో కొత్తపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన స్థలాన్ని ఎస్పీ పరిశీలించి, సంబంధిత వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్, ఎస్బి సీఐ అళహరి శ్రీనివాస్, ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్, కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి, ఎస్ఐలు రమేష్, సుబ్బారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమించే లాడ్జీలపై కఠిన చర్యలు

● నిర్వాహకులకు ఈస్ట్ డీఎస్పీ అజీజ్ హెచ్చరికలు

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలు అతిక్రమించే లాడ్జిలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఎస్పీ వకుల్ జిందాల్ ఉత్తర్వుల మేరకు ఆయన కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో సీఐ వీరయ్య చౌదరి ఆధ్వర్యంలో ఆయా లాడ్జిల యజమానులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. డీఎస్పీ మాట్లాడుతూ లాడ్జిలు, హోటళ్లలో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఇస్తే ఆయా లాడ్జిలు, హోటళ్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని వీఐపీ రోడ్డులోని ఓ వైన్స్ వద్ద కాలువలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో మంగళవారం పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని జీజీహెచ్ మార్చురీకి తరలించారు. మృతుని వయస్సు 45 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు నగరంపాలెం సీఐ కిశోర్‌కు 8688831336 తెలియచేయాలని పోలీసులు కోరారు.

భార్యపై హత్యాయత్నం

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : శ్రీనగర్‌కి చెందిన గొడుగు పద్మపై ఆమె భర్త హత్యాయత్నం చేశాడు. పద్మ టైలరింగ్ పనులు చేస్తూ జీవిస్తుంది. 25 సంవత్సరాల క్రితం సర్వేశ్వరరావుతో పెళ్లి జరిగింది. ఇద్దరు ఆడపిల్లలు సంతానం ఉన్నారు. ఆమె భర్త డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. ప్రతి రోజూ మద్యం సేవించి ఇంటికి వచ్చి అకారణంగా భార్య పద్మతో గొడవ పెట్టుకొని, అసభ్యంగా తిడుతూ, కొడుతూ హింసిస్తున్నాడు. ఈనెల 7న అతిగా మద్యం సేవించి వచ్చి, గొడవపెట్టుకొని కర్రలు, రాళ్లతో దాడి చేసి ఇష్టం వచ్చినట్లు కొట్టాడు. కత్తితో గొంతు కోయబోయినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అరండల్‌పేట పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్యే రామాంజనేయులు వ్యాఖ్యలు గర్హనీయం

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): దళిత నాయకులను అవమానించేలా ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు చేసిన వ్యాఖ్యలు అత్యంత గర్హనీయమని మాలమహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకటరావు విమర్శించారు. బ్రాడీపేటలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో తురక పాలెంలోని బాధిత కుటుంబాలతో కలిసి ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే రామాంజనేయులు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో దళిత సంఘాల నాయకులున్నారు.

నేటి నుంచి నారా చంద్రబాబు నాటకోత్సవాలు

గుంటూరు(తూర్పు), అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి అభినయ సంస్థ, ఠాగూర్ మెమోరియల్ ట్రస్ట్ గుంటూరు ఆధ్వర్యంలో 15, 16, 17 తేదీలలో నారా చంద్రబాబు నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అభినయ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

బ్యాంకు ఉద్యోగులకు ఆర్థిక సౌకర్యాలను విడుదల చేయాలి

గుంటూరు(తూర్పు), అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక సౌకర్యాలను విడుదల చేయాలని జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘ నాయకులు కిషోర్ కుమార్, కేఎస్ రావు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారానికై అరండల్‌పేటలో ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. డిసెంబరు 10న పార్లమెంటు ఎదుట జరిగే ధర్నాలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి బాషా, మురళీ, రామకృష్ణ, ఉద్యోగులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజల కోసం ప్రత్యేక యాప్

● పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి


స్త్రీల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ ప్రజల కోసం త్వరలో ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి చెప్పారు. గుంటూరు పశ్చిమ కార్యాలయంలో మంగళవారం ఆమె 'మహిళా గ్రీవెన్స్ డే' నిర్వహించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి శుక్రవారం ప్రజల కోసం గ్రీవెన్స్ డే నిర్వహిస్తుండగా, తాను నియోజకవర్గ మహిళల కోసం ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళా గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి వారం సంబంధిత శాఖాధికారులను ఆహ్వానించి, ఫాస్ట్ ట్రాక్ పరిష్కార విధానంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆమె చెప్పారు. కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మహిళలపై వైసీపీ నేతల అవమానకర వ్యాఖ్యలు హేయం

వైసీపీ నాయకులు మహిళలపై చేసిన అవమానకర వ్యాఖ్యలు ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు చేసిన వ్యాఖ్యలకు తక్షణమే రాష్ట్రంలోని ప్రతి మహిళకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే మహిళా లోకం తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం చరిత్రాత్మక ఘట్టం

విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ దూరదృష్టితోనే ఇది సాధ్యమైనదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రభుత్వం గూగుల్‌తో కుదుర్చుకున్న ఒప్పందం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం అని చెప్పారు. ఈ ఒప్పందం ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధి కొత్త దశలో అడుగుపెడుతుందని, సాంకేతిక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టే చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వల్ల 1.88 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

● ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్


దేగల ప్రభాకర్

గుంటూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): గూగుల్ క్లౌడ్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం శుభపరిణామం అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. టీడీపీ గుంటూరు నగర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పారిశ్రామికంగా, ఆర్థికంగా దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అతి తక్కువ సమయంలోనే రూపుదిద్దుకుంటుందని అన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మరోవైపు మంత్రి నారా లోకేశ్ అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చేస్తున్న కృషికి నిదర్శనమే రాష్ట్రానికి వస్తున్న కంపెనీలన్నారు. అమెరికా తర్వాత అతిపెద్ద ఏఐ హబ్‌ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేస్తోందన్నారు. గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు వైసీపీ కుట్రలు చేయడం దుర్మార్గమన్నారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE I ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR

I.P No: 42 / 2025

BETWEEN:

Jalireddy Gari Venkata Narayana Reddy, S/o.Peda Nagi Reddy, R/o.# 54-7-188/1, Srikanth Nagar, R.T.C. Colony Main Road, Near Employees Colony Park, Guntur. ....Petitioner

And

1)Noolu Jaya Naga Koti Manohar, S/o.Nagaraju, R/o. Janapati road, Piduguralla, Palnadu Dt., 2)Puli Sirisha, Daughter of Samba Siva Rao, R/o 54-6-1847, RTC Colony, near Koti Reddy shop, Guntur-522001,3)Sanikommu Kondamma, W/o.Venkata Reddy, r/o. Gandhi nagar 3rdlane, Guntur.4)Chennagiri Maheshwara Reddy, S/o.Peda Malla Reddy, r/o.G.Kothapalle,Racharla (Md), Prakasam Dt.5) Reddy Malli Eswaramma, D/o. Peda Malla Reddy, r/o. Venkateswara colony, Gorantla Road, Guntur Dt. 6)Bolla Rama Devi, W/o. Brahma Reddy, r/o. near Ibrahim Masjid, shop employees colony, sitaramnagar, Guntur Dt. 7)Bijjam Venkata Subba Reddy, S/o.Venkata Reddy, RTC Colony, near Koti Reddy shop, Guntur-522001.8) Nukala Nageswara Rao, father name not known, r/o Gurunilayam D.No.3-29-69, 1/1 Krishna nagar, Guntur-522006.9) Gangarapu Rosi Reddy, S/o.Lakshma Reddy, r/o. Padmavati nagar 2ndlane, Guntur. 10) Reddy Lakshmipathi Sudha, W/o. Peda Kasi Reddy, r/o. G.Kothapalle, Racharla (Md), Prakasam Dt.11)Boggu Pulla Reddy, father name not known, r/o. Shop Employees Colony, near YSR park, Guntur Dt.12) Nimmala Rami Reddy, father name not known, r/o. Sri Saravana Apartments, near Ibrahim Masjid, shop emplcyees colony, RTC colony, Guntur.13) Kaipu Madhava Reddy, S/o.Venkata Reddy, Guntur Rural (Md), Guntur Dt.14)Kota Venkata Mohan Reddy, S/o. Venkata Reddy, r/o. near Durga Bhavani cool drinks and kirana, RTC colony main road, Reddy's colony, Guntur Dt.15) Kamireddy Peda Venkata Reddy, S/o.Venkata Reddy, r/o. D.No.54-11-2606, Employees colony, sitaramnagar, Guntur.16) Bijjam Venkateswara Reddy, S/o. Venkata Reddy, r/o D.No.54-7-1884, RTC colony near employees park, Guntur district.17) Bijjam Venkata lakshmamma, wife of Venkata Reddy, r/o. D.No.54-7-1881, RTC colony near Koti Reddy shop, Guntur Dt.18) Jali Reddy Gari Rama Chandra Reddy, S/o. Peda Nagi Reddy, r/o. D.No.54-6-1594, shop employees colony, Guntur.19)Jali Reddy Gari Venkata Subba Reddy, S/o.Chinna Nagi Reddy, r/o. 2nd lane Padmavathi nagar, Guntur.20) Sadula Hari Prasad, S/o. Balayya, r/o. D.No.54-9-1976, RTC colony Guntur.21) Kesari Subba Reddy,father name not known,r/o. Gandhi nagar near pedda masjid, near sachivalayam no.67, Guntur.22)Kamireddy Shekhar Reddy, son of Chinna Venkata Reddy, r/o. D.No.54-6-1850, shop employees colony, Guntur Dt.23) B.Samrajayam, husband name not known, r/o. Paramayakunta, main road, Guntur. 24)Siddireddy Rajeswari, husband name not known, Srinivas Rao Peta, behind Phoenix Mall, Guntur.25) Shaik Kadharvali, S/o.Janisab, r/o. Peda Kakani, Guntur.26) Reddy Bhupal Reddy, S/o. Chinnapa Reddy, r/o. G. kothapalle, Racharla Mandal, Prakasam Dt.27) Mararm Narayana Reddy, S/o. Chenna Reddy, r/o. G. kothapalle, Racharla (Md),Prakasam Dt.28) Annapureddy Uma maheswari, W/o.Venkata Reddy, r/o.near bus stop, Vanasthalipuram, Hyderabad.29) Kamireddy Venkata Subba Reddy S/o.Chinna Venkata Reddy, r/o. near YSR park, shop employees colony, Guntur. 30) Bijjam Venkata Ramana Reddy, S/o. Pitchi Reddy, r/o. 6thlane Gunturivarithota, Guntur.31) Gangarapu Basi Reddy, S/o.Ranga Reddy, r/o. 3rd lane Gunturivari thota, Guntur.32) Nelakurthi Hari Babu, S/o. Seshagiri, r/o. D.No.41-2-370, Arundhati nagar, Mangaldas Nagar, Agarthavarapadu, Guntur.33) Gunji Sarada, W/o. Koteswara Rao, r/o. 3rd lane, RTC colony, Guntur.34)Maram Srinivas Rao, father name not known, r/o. main road, lalapeta, Guntur.35)Bommireddy Venkata Ramana Reddy, S/o. Narayan Reddy, r/o. RTC colony, Behind kanna school, Guntur.36) Bommireddy Sai Aparna , W/o. Rajnikanth Reddy, r/o. RTC colony, Behind kanna school, Guntur Dt.37) Bommireddy Venkata Rajinikanth Reddy, S/o.Venkata Ramana Reddy, r/o.RTC colony, Behind kanna school, Guntur Dt.38) Ravula Yelamanda, S/o. Venkateswarlu, r/o. D.No.4-39, Old Guntur, Guntur. 39) Kaipu Bhaktha Vatsala Reddy, S/o. Seetha Rami Reddy, r/o.Srisnivas Rao Peta, behind Phoenix Mall, Guntur,40)Kaipu Kalyan Kumar Reddy, S/o.Srinivas Reddy, r/o. 53-14-1395, Ziya Uddin nagar, RTC colony, Seetha Ram Nagar, Guntur.,41)Peram Sankar Reddy, son of Peram Krishna Reddy, r/o. 3rd lane, Ragava Nagar Main Road, Guntur. 42) Tellapati Madhavi, W/o. Raghava, r/o. D.No.54-7-1881/1, RTC colony near Koti Reddy Shop, Shop Emplooyees colony, Guntur.43) Tellapati Navyasree, Daughter of Raghava,r/o.D.No.54-07-1881/1, RTC colony near Koti Reddy Shop, Shop Emplocyees colony, Guntur., 44)Puli Aruna, wife of Sambasiva Rao, r/o. D.No.54-06-1847, RTC colony near Koti Reddy Shop, Shop Emplooyeescolony,Guntur district,45) Puli Sambasiva Rao, S/o. Papa Rao, r/o. D.No.54-06-1847, RTC colony near Koti Reddy Shop, Shop Emplooyees colony,Guntur Dt. 46) Pullagorla Venkateswara Rao, S/o. father name not known, Shop Employees Colony, R.T.C Colony, Guntur Dt. 47) Maturi Santosh Kumar, S/o.father name not known, office at Deloitte Parks Vista,Divyasree Town Center,Amani Bellandur Kane Village, Varthur Hobli, Bengaluru, Karnataka-560037,48) Bonennagari Hari Chandra Prasad, S/o.Narapa Reddy, r/o. G-kothapalle, Giddalru Taluka, Racherla mandal, Prakasam Dt..49)Jikkala Bala Rami Reddy, S/o. Chinnapu Reddy, r/o. G-kothapalleGiddalru Taluka, Racherla mandal, Prakasam district.50) Maram Mohan Reddy, son of Pedda Nagi Reddy, r/o. R.T.C cross roads, Gandhi nagar, Hyderabad.51) Reddy Rama lakshamamma, wife of Subba Reddy, r/o. R.T.C cross roads, Gandhi nagar, Hyderabad.52) Kotu Ramana Reddy, S/o. Venkata Reddy, r/o G-kothapalle, Racherla (Md), Prakasam Dt..53) K.Bhagya Lakshmi, W/o. Madhusudhan Reddy, r/o. GoPeram puram camp, Bailuru post, Kolaru mandal, Ballari, Karnataka.54) Medam Kavita, daughter of Pulla Reddy, r/o 8-9, Bommalasatram, Nandyal Dt.55) Kaipu Bhupal Reddy, S/o. Pedda Venkata Reddy, r/o. G-kothapalle, Racherla mandal, Prakasam Dt. 56) Jalireddy Gari Maheswara Reddy, S/o. Chinna Malla Reddy, r/o.G-kothapalle, Racherla (Md), Prakasam Dt.57) Kothakota Gangaiah, S/o. Yellaiah, r/o.G-kothapalle, Racherla (Md), Prakasam Dt..58) Pasam Venkateswara Reddy, S/o.Pasam Venkata Reddy, r/o. A.Koduru, Nandyal district-518523. 59) ReddychidambaramPitchi Reddy, S/o.Nagi Reddy, r/o. G-kothapalle, Racherla (Md), Prakasam district.60) Medam Sadi Reddy, S/o.Bali Reddy, r/o. near Chittiemma shop, RTC colony, Guntur.,61) Bijjam Lakshmi Rajyam, W/o. Venkateswara Reddy, r/o. D.No.54-7-1884, RTC colony near employees park, Guntur.62) Kondreddy Vishnuvardhan Reddy, S/o.Venkata Reddy, r/o. Vengalareddypalle, Giddalru (Md), Prakasm Dt. 63) Jalireddy gari Venkata Reddy, S/o. Pedda Malla Reddy, r/o. G-kothapalle, Racherla (Md), Prakasam Dt.64) Kankara Narayana Reddy, S/o.Chinna Venkata Reddy,r/o.R-kothapalle, Besthavaripeta mandal, Prakasam Dt. 65) Kankara Venkata Reddy, S/o. Bali Reddy, r/o. R-kothapalle, Besthavaripeta (Md), Prakasam Dt. 66) Kankara Chinna Venkata Reddy, S/o.Bali Reddy, r/o.R-kothapalle, Besthavaripeta (Md), Prakasam Dt. 67) Pasam Venkata Reddy, S/o.Poli Reddy, r/o. A-koduru, Nandyal Dt.-518523. 68) Tumu Venkateswara Reddy, S/o.Malla Reddy, r/o.Lakkavaram, Talluru (Md), Prakasam Dt.-523264. 69)Irram Prabhakar Reddy, S/o. Venkata Reddy, r/o.Nandikotkuru, Kurnool Dt.70) Irram Rama Devi wife of Irram Prabhakar Reddy, r/o. Nandikotkuru, Kurnool Dt.71) Mula Rama Sulochana, W/o.Bhaskar Reddy, r/o.G-kothapalle, Racherla (Md), Giddalru mandal, Prakasm Dt. 72) Tulasi Eswar Reddy, S/o.Vijay Sekhar Reddy, r/o. Eluru, Eluru Dt.73) Idamakanti Bhaskar Reddy, S/o. Vannur Reddy, r/o.Giddaluru Village and (Md), Prakasm Dt.74) Dereddy Ranjith Kumar Reddy, S/o. Maheswar Reddy, r/o. Giddaluru (Md), Prakasm Dt.75) Kami Reddy Polamma, W/o. Chinna Poli Reddy, r/o. G-kothapalle, Racherla (Md), Prakasm Dt.76)Madem Eswar Reddy,S/o.Souda Reddy,R/o G-kothapalle, Racherla(Md), Prakasm Dt.77) Kami Reddy Ravi Kumar Reddy, S/o.Narayana Reddy, r/o.G-kothapalle, Racherla (Md), Prakasm Dt.78) Kanku Srinivas Reddy, S/o. Pedda Venkata Reddy, r/o. R-kothapalle, Besthavaripeta mandal, Prakasam Dt.79) Reddy Kasi Reddy,S/o.Chinna Malla Reddy, r/o.R-kothapalle, Besthavaripeta mandal, Prakasam Dt.80) Sirivella Ramadevi, W/o. Rangaswamy Reddy, r/o. G-kothapalle, Racherla (Md), Prakasm Dt.81) Kami Reddy Bala Akki Reddy, S/o. Pedda Poli Reddy, r/o.G-kothapalle, Racherla (Md), Prakasam Dt. 82) Idumakanti Srinivas Reddy, S/o. Pedda Venkata Rami Reddy, r/o.Nallaguttla, Komurolu (Md), Prakasam Dt.83) Kaipu Venkata Rami Reddy, S/o. Bali Reddy, r/o. Gangapalle, Racherla (Md), Prakasm Dt.84) Kondreddy Venkata Reddy, S/o.Guri Reddy, r/o.Vengalareddypalle, Giddalru (Md), Prakasm Dt. 85) Kondreddy Giridhar Reddy, S/o.Venkat Reddy, r/o. Vengalareddypalle,Giddalru mandal, Prakasm Dt. 86) Badham Venkata Lakshmamma, W/o. Nagi Reddy, r/o. Vengala Reddypalle, Giddalru (Md), Prakasm Dt. 87) Kondreddy Vishnu Vardhan Reddy, S/o. Venkata Reddy, r/o. Vengalareddypalle, Giddalru (Md), Prakasm Dt. 88) Chidambaram Swamy Ranga Reddy, S/o.Nagi Reddy, r/o.G-kothapalle, Racherla (Md), Prakasm Dt. 89)Reddy Madhava Reddy, S/o.Malla Reddy, r/o.G-kothapalle, Racherla (Md),Prakasm Dt. 90) Kondreddy Venkata Reddy, S/o. Pedda Venkata Reddy, r/o. Gundrapalle, Komarolu mandal, Prakasam Dt.91) Reddy Chinna Kasi Reddy, S/o.Chinna Malla Reddy, r/o. R-kothapalle, Besthavaripeta (Md), Prakasam Dt. 92) Idamakanti Chaitanya Kumar Reddy, S/o. Prabhakar Reddy, r/o. Vengalareddypalle, Giddalru (Md), Prakasm Dt.93) Bodennagari Malleswara Reddy, S/o.Nagi Reddy, r/o. G-kothapalle, Racherla (Md),Prakasm Dt.94) Pasam Venkata Reddy, S/o. Poli Reddy, r/o. A.Koduru Village, Bandi Atmakuru (Md), Nandayal Dt.95) Jali Reddy Gari Nagamma, W/o. Nagi Reddy, r/o. 2nd lane, R.T.C.Colony, Guntur.96) Kami Reddy Pedda Venkata Subba Reddy, S/o. Venkata Subba Reddy, r/o. G-kothapalle, Racherla (Md), Prakasam Dt.97) Kami Reddy Venkatamma, W/o. Pulla Reddy, r/o. 1st lane R.T.C.Colony, Guntur.98) Kami Reddy Rama Chandra Reddy, S/o.Rami Reddy, r/o. G-kothapalle, Racherla mandal, Prakasam 99) Jali Reddy Gari Maheswar Reddy, S/o. Chinna Malla Reddy, r/o. G-kothapalle, Racherla (Md),Prakasm Dt.100) Loki Reddy Naga lakshmamma, W/o. Narayana Reddy, r/o. Akkireddypalle, Giddalru (Md), Prakasm Dt.101) Mukkera Rama Devi, wife of Ramana Reddy, r/o. 3rd lane, employees colony, Guntur.102) Sangu Cinna Venkata Subba Reddy, S/o. Pedda Subba Reddy, r/o. A.Koduru Village, Bandi Atmakuru Mandal, Nandayal Dt.103) Pasam Raghu Rami Reddy, S/o. Venkata Reddy, r/o.A.Koduru Village, Bandi Atmakuru (Md), Nandayal Dt.104) Kaipu Ramana Reddy, S/o. Chinna Veera Reddy, r/o.Chinaganipalli Village, Racherla mandal, Prakasm Dt.105) The Official Receiver, Guntur District Court, Guntur.

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్ సాల్వెంట్‌గా డిక్లేర్‌చేయుమని దాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైన అభ్యంతరములు ఉంటే తెలుపుకొన వలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది:21-11-2025కి** వాయిదావేసి నారు. కావున ఆరోజున **ఉ॥గం॥10:30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీతరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును. (శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు).

వాయిదా తేది:21-11-2025.

ఏ.ఆర్. శ్రీనివాసమూర్తి, పిటీషనరు తరపు అడ్వకేటు, కృష్ణనగర్ 2వ లైను, గుంటూరు. సెల్ : 8019326548

శివకాశీ టూ గుంటూరు

● దీపావళి బాణసంచా అక్రమ రవాణాపై కొరవడిన నిఘా ● కనిపించని అధికారుల తనిఖీలు

గుంటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రానున్న దీపావళికి బాణసంచా విక్రయాలకు కొందరు వ్యాపారులు అడ్డదారులు దొక్కుతున్నారు. ఎటువంటి నిబంధనలు పాటించకుండా అక్రమంగా బాణసంచా తీసుకొచ్చి వ్యాపారం చేసి సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కోట్ల రూపాయల బాణసంచా అక్రమ పద్ధతిలో తరలివస్తోన్నా వాణిజ్యపన్నులశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్న దాఖలాలు కనిపించకపోవటం విమర్శలకు తావిస్తోంది. బాణసంచా తయారీకి కీలక కేంద్రమైన తమిళనాడులోని శివకాశి నుంచి కొందరు వ్యాపారులు భారీ ఎత్తున సరకు రవాణా చేస్తున్నారు. కొందరు అక్రమ పద్ధతిలో మరికొందరు ఎటువంటి బిల్లులు లేకుండానే అనధికారికంగా బాణసంచాను వాహనాలలో గోడౌన్‌లకు తరలిస్తున్నారు. శివకాశి నుంచి నేరుగా ఉమ్మడి గుంటూరు జిల్లాకు బాణసంచా అక్రమ పద్ధతిలో తరలివస్తున్నా వాణిజ్యపన్నులశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు కనిపించటం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మాచర్ల, నరసరావుపేట, సత్తెనపల్లి, అమరావతి, చిలకలూరిపేట, మంగళగిరి, గుంటూరు వంటి ప్రాంతాల్లో బాణసంచా విక్రయ కేంద్రాలు పెద్ద ఎత్తున వెలిశాయి. దీపావళి సందడి మాటున అక్రమ రవాణాలో ఎటువంటి బిల్లులు లేకుండానే కోట్లాది రూపాయల సరుకు రవాణా అవుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



● నిబంధనలు హుష్...!

ఇక బాణసంచా హోల్‌సేల్ విక్రయాల్లో దుకాణదారులు నిబంధనలు పాటించటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పండుగ రోజు విక్రయాలు చేసేందుకు చిల్లర వర్తకులు హోల్‌సేల్ వ్యాపారుల నుంచి బాణసంచా కొనుగోలు చేస్తుంటారు. పండుగ సమీపిస్తుండటంతో ఇప్పటికే పెద్దఎత్తున బాణసంచా కొనుగోలు చేశారు. వారికి ఎంత వరకు బిల్లులు ఇస్తున్నారో తెలియడం లేదు. దీనిపై కనీసం అధికారులు తనిఖీలు చేసిన సందర్భాలు కూడా లేకపోవటం అనేక విమర్శలకు తావిస్తోంది. అయితే బాణసంచా విక్రయాలు 18 శాతం జాబితాలో ఉండటంతో ఆ దిశగా ఎంత వరకు క్రయవిక్రయాలు జరుగుతున్నాయన్న లావాదేవీలపై వాణిజ్యశాఖ అధికారులు దృష్టి సారించాలని వినియోగదారులు కోరుతున్నారు.

గడ్డిపూలు.. కనువిందు

పాలపాడు రహదారిలో చిలకలూరిపేట మేజర్ కాల్వ కట్టపై గడ్డిమొక్కలకు పూసిన పూలు కనువిందు చేస్తున్నాయి. ఈ పూలతో కాల్వ గట్టు తెలుపు వర్ణంతో శోభిల్లుతుంది.

-ఆంధ్రజ్యోతి, నరసరావుపేట



వైద్య కళాశాలకు బస్సు విరాళం


● త్వరలో అందజేయనున్న యూనియన్ బ్యాంకు

గుంటూరు మెడికల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గుంటూరు వైద్య కళాశాల సామాజిక వ్యాధి నిరోధక శాస్త్రవిభాగానికి రూ.30 లక్షల విలువైన బస్సును విరాళంగా అందజేసేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎంసీ బ్రాంచ్ ఆమోదం తెలిపింది. మరో వారం రోజుల్లో ఈ బస్సును జీఎంసీకి అందజేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇటీవల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారీ, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మాధవి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ అధికారులను కలసి వైద్య విద్యార్థుల కోసం బ్యాంక్ తరఫున బస్సును విరాళంగా అందజేయాలని కోరారు. వీరి అభ్యర్థన పట్ల బ్యాంక్ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారు. రూ. 30 లక్షలతో నూతన టాటా స్టార్‌బస్ ప్రైమ్‌ను కొనుగోలు చేశారు. దీనిని త్వరలో ఎస్‌పీఎం విభాగానికి అందజేస్తారు. ఇదే రీతిలో వైద్య కళాశాలలోని గార్డెన్స్‌లో చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు కూడా యూనియన్ బ్యాంక్ అధికారులు ఆమోదం తెలిపారు. ప్రభుత్వాసుపత్రి న్యూరాలజీ విభాగంలోని స్లీప్ ల్యాబ్‌లో అవసరమైన రూ.30 లక్షల విలువైన వైద్య పరికరాలను విరాళంగా అందజేసేందుకు మరో బ్యాంక్ ముందుకొచ్చినట్లు తెలిసింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జీఎంసీకి ఈ విరాళం అందజేసేందుకు సదరు బ్యాంక్ అధికారులు ఆమోదం తెలిపినట్లు సమాచారం. కళాశాలకు వచ్చే వయో వృద్ధులు, దివ్యాంగులను దృష్టిలో ఉంచుకొని వారి కోసం ఆవరణలో నడిపేందుకు బగ్గీ వంటి మినీ మోటారు వెహికల్‌ను రూ.4 లక్షల వ్యయంతో కొనుగోలు చేసి విరాళంగా అందజేసేందుకు మరో సంస్థ ముందుకొచ్చింది. కాగా, రూ.40 లక్షల వ్యయంతో వైద్య కళాశాలలో చేపట్టిన క్యాంటీన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, ఈ వారంలో దాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారీ తెలిపారు. ఇదిలా ఉంటే వైద్య విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కళాశాల ఆవరణలోనే కొత్తగా కో ఆపరేటివ్ స్టోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు.


ప్రకాశం బ్యారేజి వద్ద కొనసాగుతున్న
వరద ఉధృతి

దిగువకు 1,03,350 క్యూసెక్కుల నీటి విడుదల

తాడేపల్లి టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టుతోపాటు మున్నేరు, వెలగలేరు, కీసర తదితర ప్రధాన వాగుల నుంచి 1,15,971 క్యూసెక్కుల వరద నీరు మంగళవారం ఇన్‌ఫ్లోగా నమోదవుతున్నట్టు ఇరిగేషన్ జేఈ రాజేశ్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా దిగువకు 1,03,350 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టా కాలువకు 7,431 క్యూసె క్కులు, పశ్చిమ డెల్టాకు 5,009 క్యూసెక్కులు, గుంటూరు చానల్ కాలువకు 181 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.



ప్రకాశం బ్యారేజి దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు




సాగర్‌లో 4 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

విజయపురిసౌత్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జున సాగర్‌కు వరద నీరు వస్తుండడంతో అధికారులు మంగళవారం నాలుగు క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. సాగర్ జలాశయ నీటిమట్టం 589.80 అడుగులు ఉంది. ఇది 311.44 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10,040 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7,190 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,657 క్యూసెక్కులు, 4 క్రస్ట్‌గేట్లను 5 అడుగులు మేర ఎత్తి 32,316 క్యూసెక్కులు, ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 1200 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లోగా 84,403 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 84,403 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

టెయిల్‌పాండ్ నుంచి 69,616 క్యూసెక్కుల నీటి విడుదల

రెంటచింతల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ నుంచి 69,616 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజు తెలిపారు. టెయిల్‌పాండ్‌కు చెందిన 20 రేడియల్ క్రస్ట్‌గేట్లకు గాను 4 గేట్లను 2.5 మీటర్లు, ఒక గేట్‌ను 2 మీటర్ల మేర ఎత్తి 61,196 క్యూసెక్కులు.. విద్యుదుత్పత్తి అనంతరం టెయిల్ రేస్ చానల్ ద్వారా 8,420 క్యూసెక్కులు మొత్తంగా 69,616 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేసినట్లు వారు చెప్పారు. సోమవారం వరకు రెండు యూనిట్ల ద్వారా 0.9988 ఎంయూల విద్యుత్ తయారైందన్నారు. ఎగువన ఉన్న సాగర్, ఎత్తిపోతల, హాలియా వాగుల నుంచి 66,014 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వస్తోందని చెప్పారు. రిజర్వాయర్‌లో పూర్తిస్థాయిలో 75.50 మీటర్ల మేర నీరుండగా ఇది 7.080 టీఎంసీలకు సమానమని తెలిపారు.

టెయిల్‌రేస్ చానల్ ద్వారా విడుదలవుతున్న నీరు



దేశంలో జీఎస్‌టీ సంస్కరణలు విప్లవాత్మకం

● మాజీ కమిషనర్ జాన్సన్

ఏఎన్‌యూ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): భారత ఆర్థిక వ్యవస్థలో జీఎస్‌టీ సంస్కరణలు విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చాయని తమిళనాడు మాజీ ఆదాయపు పన్ను కమిషనర్ జాన్సన్ వెల్లడించారు. ఏఎన్‌యూ వాణిజ్య, వ్యాపార నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో జీఎస్‌టీ 2.0- సూపర్ జీఎస్‌టీ- సూపర్ సేవింగ్స్ అనే అంశంపై మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాన్సన్ మాట్లాడుతూ భారత పన్ను వ్యవస్థ చారిత్రాత్మక పరిణామమని, ప్రాచీన వాణిజ్య సుంకాల నుంచి ఆధునిక జీఎస్‌టీ పన్ను నిర్మాణాలు ఎంతో కీలకమని చెప్పారు. విద్యార్థులు పన్ను విధానం గురించి అవగాహన పెంచుకోవాలని వివరించారు. జీఎస్‌టీ పన్ను విధానం పారదర్శకతతో పాటు సరళీకృత ఆదాయ సామర్థ్యాన్ని పెంచుతుందని అన్నారు. డిజిటలైజేషన్ పన్ను విధానం పరిపాలనలో కీలక మార్పులను తీసుకువచ్చిందని జాన్సన్ పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఏఎన్‌యూ తాత్కాలిక రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు పన్ను విధానంలోని పరిణామాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆదాయపు పన్ను మాజీ కమిషనర్ జాన్సన్

ఎన్‌సీసీ బలోపేతానికి కృషి

● డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమోడోర్ నర్సింగ్ సైలానీ



ఎన్‌సీసీ క్యాడెట్లతో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమోడోర్ నర్సింగ్ సైలానీ తదితరులు

గుంటూరు (తూర్పు), అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్‌సీసీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్టు ఏపి, తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమోడోర్ నర్సింగ్ సైలానీ అన్నారు. గుంటూరు 10 ఆంధ్ర బాలికల బెటాలియన్‌ను గుంటూరు కల్నల్ సుదాన్షు దుబేతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సైలానీ మాట్లాడుతూ, విద్యార్థుల్లో జాతీయత భావాన్ని, దేశం పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు ఎన్‌సీసీ తోడ్పాటునందిస్తుందన్నారు. ఎన్‌సీసీలో చేరేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. అనంతరం జాతీయ స్థాయి శిబిరాల్లో అవార్డు గెలుచుకున్న క్యాడెట్లను ఆయన కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ కాలేజ్ ఫర్ ఉమెన్, ఆర్వీఆర్‌జేసీ ఇంజనీరింగ్ కళాశాల, గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలల బాలికల ఎన్‌సీసీ క్యాడెట్లు, కమాండింగ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కల్నల్ ఎస్వీఎస్ సుదర్శన్, ఏవో పట్వార్ పాల్గొన్నారు.

ఎవరయ్యేనో కోటీశ్వరులు..!

● అభివృద్ధిలో ప్రత్యేకత చాటితే రూ. కోటి నజరానా
● గ్రామ పంచాయతీలకు కేంద్రం ఆఫర్



సత్తెనపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిని సారించాయి. తాను నిర్దేశించిన తొమ్మిది అంశాల్లో పురోగతి సాధించిన పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం రూ.కోటి నజరానాను ప్రకటించింది. స్థానిక అవసరాలు, భౌగోళిక అంశాలకు తగ్గట్టుగా పంచాయతీలు ప్రత్యేకతను చాటుకోవటం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన తొమ్మిది అంశాలను పరిగణనలోకి తీసుకొని పంచాయతీలకు పురస్కారాలు ప్రకటించనున్నారు. ప్రభుత్వ మార్గనిర్దేశాల మేరకు పంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధిని డాక్యుమెంటరీ రూపంలో చిత్రీకరించి జిల్లా పంచాయతీ అధికారికి అందజేయాలి. వీటిని డీపీవో కార్యాలయ అధికారులు పరిశీలించి ఉత్తమమైనవిగా ఎంపిక చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో అధికారులు డిసెంబరులో పురోగతి, సూచిక ప్రగతిని గుర్తించి ప్రోత్సాహకానికి ఎంపికైన పంచాయతీలను ప్రకటిస్తారు. ఆయా పంచా యతీలకు కేంద్ర ప్రభుత్వం రూ.కోటి నజరానాను అందజేస్తుంది.

తొమ్మిది అంశాలు ఇవే...

పంచాయతీల్లో ఏఏ అంశాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలో కేంద్రం ఇప్పటికే ప్రకటించింది. అవి గ్రామ పంచాయతీలో పేదరికం లేని జీవనోపాధి కల్పన, ప్రజారోగ్యం, శ్రేయస్సును మెరుగు పరిచే కార్యక్రమాలు నిర్వహించటం, పిల్లల సంరక్షణ, అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం కల్పించటం, ప్రజలకు స్వచ్ఛమైన నీటిని పుష్కలంగా అందుబాటులోకి తేవటం, గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉంచటం, మౌలిక సదుపాయల అభివృద్ధి, గ్రామంలో సామాజిక న్యాయానికి సురక్షిత వాతావరణం నెలకొల్పటం, శాంతియుతమైన న్యాయమైన బలమైన సంస్థలతో సుపరిపాలన, పంచాయతీ సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయలు, విద్యా ఆరోగ్యం తదితర అంశాలు ఉన్నాయి. ఈ తొమ్మిది అంశాల్లో గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు వీలుగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు ప్రభుత్వం శిక్షణ ఇవ్వనుంది. పల్నాడు జిల్లాలో 329 పంచాయతీలు ఉండగా, వీటిని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలు ప్రత్యేకంగా ప్రణాళికను సిద్ధం చేశాయి. పంచాయతీలను ప్రగతిలో పథంలో నడిపేందుకు జిల్లా పంచాయతీ అధికారులు మండలాల్లో ఈవోపీఆర్‌డీలకు ఆదేశాలిస్తూ అమలుకు సన్నాహాలు చేస్తున్నారు.

వర్సిటీలో ఘనంగా హస్తకళల ప్రదర్శన

ఏఎన్‌యూ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): హస్తకళలు ప్రాచీన వారసత్వానికి నిదర్శనమని ఏఎన్‌యూ ఫైన్ ఆర్ట్స్ విభాగం సహాయక సమన్వయకర్త డాక్టర్ దేవకాంత్ అన్నారు. మంగళవారం ప్రపంచ హస్తకళల దినోత్సవం సందర్భంగా ఏఎన్‌యూలోని లలిత కళల విభాగం ఆధ్వర్యంలో హస్తకళలతో కూడిన ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవకాంత్ మాట్లాడుతూ హస్తకళలు భారత ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటుతో పాటు సృజనాత్మకతను జోడించాయన్నారు. అనంతరం విద్యార్థులు కొండపల్లి, ఏటికొప్పాక, చెన్న పట్నం, పిచ్‌వాయి బొమ్మలు, మంగళగిరి, ధర్మవరం, కలంకారి చేనేత వస్త్రాలతో కూడిన హస్తకళల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు బి.జాన్ రత్నబాబు, శేఖర్‌బాబు, వీరయ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



హస్తకళల ప్రదర్శనలో విద్యార్థులు

వాటర్ షెడ్ పథకంతో భూగర్భ జలాల పెంపు

● అమలు చేసేందుకు డ్వామా ప్రణాళికలు సిద్ధం

వినుకొండ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని చాలా మండలాల్లో వందల అడుగుల లోతునకు బోర్లు తవ్వి నీరు తోడేస్తుండటంతో పాటు చెరువులు, కుంటల్లో పూడిక చేరి నీటి నిల్వకు అవకాశం లేకుండా పోయింది. దాంతో భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోతున్నాయి. అటువంటి చోట్ల వాటర్ షెడ్డు పథకం అమలు చేసేందుకు డ్వామా ప్రణాళికలు సిద్ధం చేసింది. ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలాల వృద్ధి, నేల కోత నివారణ ఉపాధి అవకాశాలు పెంపు లక్ష్యాలతో వాటర్ షెడ్ పథకం రూపకల్పన చేసింది. దీని కోసం జల సంరక్షణకు కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కృషి సంచాయి నిధులను కేటాయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి డ్వామా జిల్లా ప్రాజెక్టు సంచాలకుల ద్వారా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖకు పంపించామని అధికారులు తెలిపారు.

ఊట చెరువులు, రాక్ ఫిల్ డ్యాముల నిర్మాణం

వాటర్ షెడ్ పథకంలో భాగంగా వాగుల ప్రవాహ మార్గాలు, పరివాహక ప్రాంతాలలో చెక్ డ్యాములు, ఊట చెరువులు, పెర్కులేషన్ ట్యాంకులు, రాక్ ఫిల్ డ్యాములు నిర్మిస్తారు. ప్రతి నీటి బొట్టు వృథా కాకుండా నిల్వచేసి వినియోగంలోకి తెచ్చేందుకు ఇవి దోహదపడతాయి. వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలంలో ఈ సంవత్సరం మార్చిలోనే బోర్లు ఎండిపోయాయి. దీంతో తాగునీటి ఎద్దడి ఏర్పడటంతో ప్రభుత్వం 16 ఆవాస ప్రాంతాలకు మూడు నెలలపాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సి వచ్చింది. భూగర్భ జలాలు పరిమితికి మించి వినియోగించడంతో అక్కడ బోర్ల తవ్వకాలు నిషేధించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాం 2014-19 కాలంలో జిల్లాలో వాటర్ షెడ్ పథకం అమలు చేశారు. ఆ సమయంలో బొల్లాపల్లి మండలం రేమిడిచర్లలో 50 లక్షలతో చెరువులు కుంటలు ఆర్ఎఫ్‌టీలు నిర్మించారు. వాటిల్లో వాన నీరు చేరి డిసెంబరు వరకు నీరు ఉండేది. దీంతో ఆయా చుట్టుపక్కల బోర్లు అదనంగా మరో మూడు నెలలు పనిచేశాయని గ్రామస్థులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంతో పాటు భూగర్భ జలాలు అడుగంటిన జిల్లాలోని పలు మండలాల్లో వాటర్‌షెడ్ పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.



బొల్లాపల్లి మండలంలోని ఊటకుంట

జిల్లాలో గుర్తించిన మండలాలు..

అచ్చంపేట, బెల్లంకొండ, బొల్లాపల్లి, ఈపూరు, దుర్గి, కారంపూడి, మాచర్ల, రాజుపాలెం, వెల్దుర్తి, మాచవరం, పిడుగురాళ్ల, నకరికల్లు మొత్తం 12 మండలాలు గుర్తించగా ఈ మండలాల పరిధిలో 73 పంచాయితీలు 113 గ్రామాలు ఉన్నాయి.

భవిత సెంటర్లపై దాతలు శ్రద్ధ చూపాలి

పెదనందిపాడు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులపై దాతలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈవో కెన్నడీ తెలిపారు. దాతలు అందించిన పౌష్టికాహారాన్ని స్థానిక భవిత సెంటర్‌లో మంగళవారం విద్యార్థులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జరీనా, ఉపాధ్యాయురాలు పూర్ణచంద్రరావు, షర్మిళ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

తాడేపల్లి టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాలు సంభవించినప్పుడు అత్యవసర పరిస్థితిల్లో సీపీఆర్ ద్వారా రోగిని కాపాడవచ్చని ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ ఆనంద్ ప్రకాష్, విఘ్నేష్, జూనియర్ నర్సింగ్ ఆఫీసర్ రవి, వివేక్, విక్రమ్, కృష్ణ తెలిపారు. మంగళవారం ప్రకాష్‌నగర్ డ్రైవర్స్ కాలనీలోని యూపీహెచ్‌సీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిడమర్రు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, ఉర్దూ స్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం షాజీర్, సమియుల్లా తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ మానస మంజరి సిబ్బంది ప్రజలచే ప్రతిజ్ఞ చేయించి సీపీఆర్ ఆవశ్యకతను వివరించారు.

బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

కాకుమాను, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్‌ఐ పృథ్వీ ఏక్‌నాథ్ తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా విక్రయాలు జరిపితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

కొనసాగుతున్న వైద్య సేవలు

పెదనందిపాడు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని అన్నపర్రులో బీసీ బాలుర వసతి గృహంలో వైద్యాధికారి ప్రియంవద ఆధ్వర్యంలో మంగళవారం కూడా వైద్యశిబిరం కొనసాగింది. విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి వైద్యుల పర్యవేక్షణతో ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతున్నారు. విద్యార్థులు కూడా ఆరోగ్యంపై శ్రద్ధగా ఉండాలని వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. సీహెచ్‌వో ప్రసాద్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

రాయపూడిలో చోరీ

తుళ్లూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రాయపూడి గ్రామంలో ఇంటి తాళాలు పగలగొట్టి ఐదు వెండి నాణాలు, రూ.4 వేలు అపహరించినట్లు బాధితురాలు పద్మలత ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులకు కేసు నమోదు చేశారు. ఒంగోలులో ఉంటున్న కుమార్తె దగ్గరకు వెళ్లానని, తాళాలు పగలగొట్టి ఉండటంతో పక్కింటి వారు ఫోన్ చేసి చెప్పటంతో ఇంటికి రాగా చోరీ జరిగినట్లు గుర్తించినట్లు ఆమె పోలీసులకు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ కలగయ్య తెలిపారు. వడ్డమానులో ఇంటి ముందు ఉన్న బైకును చోరీ చేశారని గ్రామానికి చెందిన శివశంకరు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

టిడ్కోలో రెండో వాటర్ ప్లాంటు ప్రారంభం

● మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు



వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న పోతినేని శ్రీనివాసరావు, తమ్మిశెట్టి జానకీదేవి తదితరులు

మంగళగిరి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో దివీస్ లేబొరేటరీస్ సంస్థ సహకారంతో మంగళగిరిలోని టిడ్కో గృహ సముదాయంలో ఏర్పాటు చేసిన రెండో రక్షిత మంచినీటి పథకాన్ని మంగళవారం ప్రారంభించారు. వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిన దివీస్ సంస్థకు, అందుకోసం కృషి చేసిన మంత్రి లోకేశ్‌కు టిడ్కో వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ దివీస్ లేబొరేటరీస్ సంస్థ ఆర్థిక సహకారంతో మంగళగిరి నియోజకవర్గంలో 30కి పైగా తాగునీటి ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, స్వచ్ఛాంధ్ర మిషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పడవల మహేష్, ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, నేతలు గుత్తికొండ ధనుంజయరావు, షేక్ రియాజ్, పందేటి తిరుపతయ్య, ఆకురాతి నాగేంద్రం, బూదాటి శ్రీనివాసరావు, ఇండ్ల రజని, షేక్ సుభాని, అన్వర్, వంగర సదాశివరావు, పఠాన్ రియాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న టీడీపీ నేత కాట్రగడ్డ మధు తదితరులు

తాడేపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పలువురు వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి కోసం అర్జీలు అందజేయగా వారికి మంత్రి లోకేశ్ మంజూరు చేయించగా ఆయా చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. అనారోగ్యంతో వైద్యశాలలో చూపించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న ముగ్గురు బాధితులు మద్దినేని ఏడుకొండలు, గుంపెన రంగమ్మలకు రూ.10 వేలు చొప్పున, ఏపూరి రమాదేవికి రూ.7500లను టీడీపీ సీనియర్ నేత కాట్రగడ్డ మధుసూదనరావు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, గ్రామ అభివృద్ధి ప్రదాత కాట్రగడ్డ మధుసూదనరావు, గ్రామ అధ్యక్షుడు ఈపూరి కోటయ్య, మద్దినేని సుబ్రహ్మణ్యం, చావలి సురేష్, షేక్ నాగూర్‌వలి, షేక్ ఇమాంసా, కామినేని సాంబశివరావు, జనసేన నేత సాయి, వడ్డేశ్వరం ప్రసాద్, వెంకన్న, కోటమ్మ, ప్రసాద్, మస్తాన్‌బి, కుమార్, పుట్టా దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి టౌన్‌లో..

తాడేపల్లి టౌన్: అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి వైద్యఖర్చుల కోసం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి లోకేశ్ ఆదేశాలతో టీడీపీ పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లభనేని వెంకట్రావు, టిడిపి 2వ వార్డు అధ్యక్షుడు కోగంటి వెంకటేశ్వరరావు, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, కళ్లం బాపిరెడ్డి, మేకా పుల్లారెడ్డి, మండవ గోపాలరావు, అద్దంకి మురళి, రావుల శిరీషారెడ్డి, రామారావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చళ్లతయారీపై అవగాహన

దుగ్గిరాల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పచ్చళ్ల తయారీ కేంద్రం(టెక్‌పార్క్) ఏర్పాటులో భాగంగా దుగ్గిరాలలోని పచ్చళ్ల తయారుదారులతో సెర్ప్ అధికారులు మంగళవారం సమావేశమై అవగాహన కల్పించారు. తాడికొండ మండలం మోతడకలో రూ.22 కోట్లతో జిల్లాస్థాయిలో పచ్చళ్ల తయారీ కేంద్రం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో విధివిధానాలపై లబ్ధిదారులతో అధికారులు మాట్లాడారు. పంచాయతీ రాజ్ నేషనల్ రిసోర్స్‌పర్సన నీలేంద్రముఖర్జి, రాజశ్రీ, సెర్ప్ అధికారులు వి.శేఖర్, మూర్తి, కిరణ్‌కుమార్, డీఆర్డీఏ డీపీఎం ఏపీడీ అశోక్‌కుమార్, ఏపీఎంలు విజయ భారతి, నాగేశ్వరరావు, సాంబశివరావు, సురేష్‌కుమార్, శ్రీలక్ష్మి, పలువురు బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

పొగాకుకు క్రాప్ హాలిడే

ఫిరంగిపురం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రైతులు పొగాకు సాగు చేయరాదని, లేదంటే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ప్రసాదరావు తెలిపారు. మండలంలోని తక్కెళ్ళపాడులో మంగళవారం జరిగిన పొగాకు రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకును సాగు చేయవద్దని తెలిపారు. పొగాకు క్రాప్ హాలిడే ప్రకటించినందున ఎవరైనా సాగు చేస్తే దున్నేస్తామని ఏవో వాసంతి హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి షేక్ సుభానీ, రైతులు పాల్గొన్నారు.

రహదారిపై ఆక్రమణల తొలగింపు

మంగళగిరి సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మంగళగిరిలోని గౌతమబుద్ధ రోడ్డుపై నగరపాలక సంస్థ అధికారులు మంగళవారం ఆక్రమణలు తొలగించారు. రోడ్డు మార్జిన్‌ను దాటి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, ఎల్‌ఈడీ బోర్డులు, ఇతర వస్తువులను తొలగించారు. మందాకిని బార్ ఎదురుగా ఓ హెయిర్ స్టైయిల్ దుకాణం నిర్వాహకులు, సిబ్బంది మున్సిపల్ సిబ్బందిపై దౌర్జన్యానికి దిగారు. దీంతో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. డిప్యూటీ సిటీ ప్లాన్ అశోక్ అక్కడికి చేరుకుని వివాదాన్ని పరిష్కరించారు.

జోగి రమేష్‌ని అరెస్టు చేయాలి

తుళ్లూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కల్తీ మద్యం తయారు చేసి కూటమి ప్రభుత్వాన్ని దెబ్బతీయాలని చూసిన వైసీపీ నేత జోగి రమేష్‌ను అరెస్టు చేయాలని నియోజకవర్గ టీడీపీ ఆర్టీఎస్ కో ఆర్డినేటర్ నెకుదిటి చందు(చంద్రశేఖర్) డిమాండ్ చేశారు. మంగళవారం తన కార్యాలయంలో చందు విలేకర్లతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి అండ్ బ్యాచ్‌ది సీఐడీ చూపిన రూ.3000 కోట్ల మద్యం స్కాం కాదని.. లక్ష కోట్ల పైనే ఉంటుందన్నారు.

మాదకద్రవ్యాలతో భవిష్యత్తు అంధకారమే

గుంటూరు(విద్య), అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): యువత మాదకద్రవ్యాలను వినియోగిస్తే భవిష్యత్తు అంధకారమేనని డీఎస్పీ భానోదయ తెలిపారు. సైబర్ సెక్యూరిటీ, మాదకద్రవ్యాల నష్టాలపై మంగళవారం నల్లపాడులోని పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, యువజన సంక్షేమ శాఖ మేనేజర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు అనుకూలంగా పనిచేస్తున్న కేంద్రం

మంగళగిరి సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కన పెట్టి కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు అనుకూలంగా పనిచేస్తుందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య విమర్శించారు. మంగళగిరి సీపీఐ కార్యాలయంలో మంగళవారం నందం బ్రహ్మేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్‌రావు, నేతలు బాపనపల్లి శ్రీనివాసరావు, పత్తెపరపు శివప్రసాద్, బాపనపల్లి వెంకటేశ్వరరావు, సీహెచ్ భాస్కర్, అంజిబాబు, కోటేశ్వరరావు, సాంబశివరావు, గుర్రం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త మనోజ్

జీవన ఎరువులపై మొగ్గు చూపాలి

● ఏరువాక డైరెక్టర్ మనోజ్

పెదనందిపాడు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): జీవన ఎరువులపై రైతులు మొగ్గు చూపాలని ఏరువాక డైరెక్టర్ మనోజ్ తెలిపారు. మండల పరిధిలోని రావిపాడులో జీవన ఎరువుల వినియోగంపై మంగళవారం అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల వల్ల భూమి సారం కోల్పోతుందన్నారు. జీవన ఎరువుల వల్ల భూమి సారవంతం అవుతుందని తెలిపారు. జీవన ఎరువుల్లో రైజోబియం, రిలీజింగ్ బాక్టీరియా, పోటాషియం, పాస్పరస్ సెల్యూలైజింగ్ బాక్టీరియా వంటివి ఉంటాయని, వీటి వల్ల మొక్కకు వ్యాధి నిరోధక శక్తి పెరగడమే కాకుండా బెట్ట వాతావరణంలో కూడా సామర్థ్యం పెంపునకు దోహదపడుతుందన్నారు.

బీటెక్ విద్యార్థినికి లాప్‌టాప్ వితరణ



రూ.75వేల లాప్‌టాప్ అందిస్తున్న కొమ్మారెడ్డి కిరణ్

తాడేపల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి కిరణ్ రూ.75 వేల లాప్‌టాప్‌ను మంగళవారం గుండిమెడకు చెందిన బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థిని సిద్దెల మానసకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్, కనికళ్ల చిరంజీవి, టీడీపీ నాయకులు చిగురుపాటి సుబ్బారావు, గుండిమెడ రమేష్‌బాబు, అనుమోలు వీరాంజనేయ ప్రసాద్, నామతోటి రాంబాబు, గుండిమెడ పాములు, సాంబశివరావు, కిషోర్, సంతోష్, బాబూరావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అరుణ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలి

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ ఏటుకూరి విజయ్‌కుమార్



అంబేద్కర్ విగ్రహ వద్ద ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ప్రత్తిపాడు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రి పెమ్మసాని సమక్షంలో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుపై అసభ్యంగా మాట్లాడుతూ దురుసుగా ప్రవర్తించిన గోళ్ల అరుణ్‌కుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ ఏటుకూరి విజయ్‌కుమార్‌మాదిగ డిమాండ్ చేశారు. ప్రత్తిపాడులోని బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కారుమూరి బెనార్డ్, వినుకొండ ఏసుబాబు, వలేటి భూషణం, శ్రీనివాస్, ఏసుదాసు, బుల్లియ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లను పరిశీలించిన డైరెక్టర్



ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్డును పరిశీలిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్-2 అర్జునరావు

ప్రత్తిపాడు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని ప్రత్తిపాడు, పాతమల్లాయపాలెం గ్రామాల్లోని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్డులను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ 2 అర్జునరావు ఆధ్వర్యంలోని బృందం పరిశీలించింది. కార్యక్రమంలో డీడబ్ల్యూఎస్‌సీ డిస్ట్రిక్ కన్సల్టెంట్ జోసఫ్, పూర్ణచంద్రరావు, ఈవోపీఆర్డీ ఆదం షఫి, సెక్రటరీలు ఖాజా, ఈవీఎస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా రోటరీ క్లబ్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రామ్‌ప్రసాద్, మంగళగిరి అధ్యక్షుడు రాజశేఖర్

మంగళగిరి సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి రోటరీక్లబ్ దివ్యాంగులకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నట్లు రోటరీ-3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్వీ రామ్‌ప్రసాద్ తెలిపారు. మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వీటీజేఎం, ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో మంగళకరం పేరిట కృత్రిమ చేతుల పంపిణీ శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళకరము పేరిట నాలుగు విడతల్లో సుమారు 900 మందికి కృత్రిమ చేతులు పంపిణీ చేశామన్నారు. రోటరీ డీజీఐ ఉదయ్ సుధీర్‌ఫిలానీ మాట్లాడుతూ రోటరీ చేపట్టే ప్రాజెక్టులు సమాజానికి, ఆయా ప్రాంతాల ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. మంగళగిరి రోటరీ అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్న అత్యాధునికమైన కృత్రిమ చేతులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 17 వరకు 160 మంది దివ్యాంగులకు కృత్రిమ చేతులను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ పీడీజీ అన్నే రత్నప్రభాకర్, రోటరీ క్లబ్ అమరావతి అధ్యక్షుడు డీవీ నరసింహం, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఈ.పూర్ణచంద్, మంగళగిరి కార్యదర్శి పారేపల్లి నిరంజన్‌గుప్తా, కోశాధికారి కేవీఎస్ ప్రకాశరావు, ప్రాజెక్టు చైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి, పూర్వ అధ్యక్షుడు గాజుల శ్రీనివాసరావు, రేవంత్‌కుమార్, అందె మురళీమోహన్‌రావు, వడ్లమూడి శ్రీనివాసరావు, కన్నెగంటి వెంకటేశ్వరరావు, చనుమోలు గోపాల్, వుడతా శ్రీనివాసరావు, డోగిపర్తి శ్రీనివాసరావు, కాపరౌతు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈడీ

దుగ్గిరాల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): దుగ్గిరాలలోని చెత్త నుంచి సంపద తయారీకేంద్రాన్ని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈడీ బీ.అర్జునరావు మంగళవారం సందర్శించారు. ఆయన వెంట ఇంజనీర్ ఎం.నారాయణ స్వామి, డీఎల్‌పీవో స్వరూపరాణి, డిప్యూటీ ఎంపీడీఓ జవహర్‌లాల్, ఏఓ చంద్రమోహన్, ఈఓ చంద్రమోహన్, డీఈఈ సతీష్, సర్పంచ్ బాణావత్ కుషీబాయి, మాజీ ఎంపీపీ వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధానకార్యదర్శి గూడూరు వెంకట్రావు ఉన్నారు.

పువ్వాడకు మాతృ వియోగం

తుళ్లూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): అమరావతి జేఏసీ కన్వీనర్ పువ్వాడ సుధాకరరావుకు మాతృవియోగం కలిగింది. మంగళవారం ఆయన మాతృమూర్తి పువ్వాడ హైమావతి అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, రాష్ట్ర రైతు నాయకుడు మర్రి శ్రీనివాసరెడ్డి, సామాజిక సంక్షేమ సంఘం చైర్మన్ పోతుల బాలకోటయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు, గ్రామ అధ్యక్షుడు కాటా అప్పారావు హైమావతికి నివాళి అర్పించారు.

ఎరువుల పిచికారిపై అవగాహన

గుంటూరు(తూర్పు), అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): గుంటూరు రూరల్ మండలం, జొన్నలగడ్డ గ్రామంలో పంటల్లో రసాయనిక మందు పిచికారీ చేస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల, వ్యవసాయ విశ్వవిద్యాలయం, రావెప్ విద్యార్థినులు పాల్గొని జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

పశ్చిమ డెల్టాకు 5009 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కృష్ణాపశ్చిమ డెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 5009 క్యూసెక్కులనీరు మంగళవారం విడుదల చేస్తున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 12.0 మట్టం ఉండగా దిగువకు 1,03,350 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు. సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్‌ఛానల్‌కు 216 క్యూసెక్కులనీరు, రేపల్లెకాల్వకు 1216, తూర్పుకాల్వకు 534, పశ్చిమకాల్వకు 189, నిజాంపట్నంకాల్వకు 377, కొమ్మమూరుకాల్వ 2440 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE I ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR

I.P No: 42 / 2025

BETWEEN :

Jalireddy Gari Venkata Narayana Reddy, S/o.Peda Nagi Reddy, R/o.# 54-7-188/1, Srikanth Nagar, R.T.C. Colony Main Road, Near Employees Colony Park, Guntur. ....Petitioner

And

1)Noolu Jaya Naga Koti Manohar, S/o.Nagaraju, R/o. Janapati road, Piduguralla, Palnadu Dt., 2)Puli Sirisha, Daughter of Samba Siva Rao, R/o 54-6-1847, RTC Colony, near Koti Reddy shop, Guntur-522001,3)Sanikommu Kondamma, W/o.Venkata Reddy, r/o. Gandhi nagar 3rdlane, Guntur.4)Chennagiri Maheshwara Reddy, S/o.Peda Malla Reddy, r/o.G.Kothapalle,Racharla (Md), Prakasam Dt.5) Reddy Malli Eswaramma, D/o. Peda Malla Reddy, r/o. Venkateswara colony, Gorantla Road, Guntur Dt. 6)Bolla Rama Devi, W/o. Brahma Reddy, r/o. near Ibrahim Masjid, shop employees colony, sitaramnagar, Guntur Dt. 7)Bijjam Venkata Subba Reddy, S/o.Venkata Reddy, RTC Colony, near Koti Reddy shop, Guntur-522001.8) Nukala Nageswara Rao, father name not known, r/o Gurunilayam D.No.3-29-69, 1/1 Krishna nagar, Guntur-522006.9) Gangarapu Rosi Reddy, S/o.Lakshma Reddy, r/o. Padmavati nagar 2ndlane, Guntur. 10) Reddy Lakshmipathi Sudha, W/o. Peda Kasi Reddy, r/o. G.Kothapalle, Racharla (Md), Prakasam Dt.11)Boggu Pulla Reddy, father name not known, r/o. Shop Employees Colony, near YSR park, Guntur Dt.12) Nimmala Rami Reddy, father name not known, r/o. Sri Saravana Apartments, near Ibrahim Masjid, shop employees colony, RTC colony, Guntur.13) Kaipu Madhava Reddy, S/o.Venkata Reddy, Guntur Rural (Md), Guntur Dt.14)Kota Venkata Mohan Reddy, S/o. Venkata Reddy, r/o. near Durga Bhavani cool drinks and kirana, RTC colony main road, Reddy's colony, Guntur Dt.15) Kamireddy Peda Venkata Reddy, S/o.Venkata Reddy, r/o. D.No.54-11-2606, Employees colony, sitaramnagar, Guntur.16) Bijjam Venkateswara Reddy, S/o. Venkata Reddy, r/o D.No.54-7-1884, RTC colony near employees park, Guntur district.17) Bijjam Venkata lakshmamma, wife of Venkata Reddy, r/o. D.No.54-7-1881, RTC colony near Koti Reddy shop, Guntur Dt.18) Jali Reddy Gari Rama Chandra Reddy, S/o. Peda Nagi Reddy, r/o. D.No.54-6-1594, shop employees colony, Guntur.19)Jali Reddy Gari Venkata Subba Reddy, S/o.Chinna Nagi Reddy, r/o. 2nd lane Padmavathi nagar, Guntur.20) Sadula Hari Prasad, S/o. Balayya, r/o. D.No.54-9-1976, RTC colony Guntur.21) Kesari Subba Reddy,father name not known,r/o. Gandhi nagar near pedda masjid, near sachivalayam no.67, Guntur.22)Kamireddy Shekhar Reddy, son of Chinna Venkata Reddy, r/o. D.No.54-6-1850, shop employees colony, Guntur Dt.23) B.Samrajayam, husband name not known, r/o. Paramayakunta, main road, Guntur. 24)Siddireddy Rajeswari, husband name not known, Srinivas Rao Peta, behind Phoenix Mall, Guntur.25) Shaik Kadharvali, S/o.Janisab, r/o. Peda Kakani, Guntur.26) Reddy Bhupal Reddy, S/o. Chinnapa Reddy, r/o. G. kothapalle, Racharla Mandal, Prakasam Dt.27) Mararm Narayana Reddy, S/o. Chenna Reddy, r/o. G. kothapalle, Racharla (Md),Prakasam Dt.28) Annapureddy Uma maheswari, W/o.Venkata Reddy, r/o.near bus stop, Vanasthalipuram, Hyderabad.29) Kamireddy Venkata Subba Reddy S/o.Chinna Venkata Reddy, r/o. near YSR park, shop employees colony, Guntur. 30) Bijjam Venkata Ramana Reddy, S/o. Pitchi Reddy, r/o. 6thlane Gunturivarithota, Guntur.31) Gangarapu Basi Reddy, S/o.Ranga Reddy, r/o. 3rd lane Gunturivari thota, Guntur.32) Nelakurthi Hari Babu, S/o. Seshagiri, r/o. D.No.41-2-370, Arundhati nagar, Mangaldas Nagar, Agarthavarapadu, Guntur.33) Gunji Sarada, W/o. Koteswara Rao, r/o. 3rd lane, RTC colony, Guntur.34)Maram Srinivas Rao, father name not known, r/o. main road, lalapeta, Guntur.35)Bommireddy Venkata Ramana Reddy, S/o. Narayan Reddy, r/o. RTC colony, Behind kanna school, Guntur.36) Bommireddy Sai Aparna , W/o. Rajnikanth Reddy, r/o. RTC colony, Behind kanna school, Guntur Dt.37) Bommireddy Venkata Rajinikanth Reddy, S/o.Venkata Ramana Reddy, r/o.RTC colony, Behind kanna school, Guntur Dt.38) Ravula Yelamanda, S/o. Venkateswarlu, r/o. D.No.4-39, Old Guntur, Guntur. 39) Kaipu Bhaktha Vatsala Reddy, S/o. Seetha Rami Reddy, r/o.Srisnivas Rao Peta, behind Phoenix Mall, Guntur,40)Kaipu Kalyan Kumar Reddy, S/o.Srinivas Reddy, r/o. 53-14-1395, Ziya Uddin nagar, RTC colony, Seetha Ram Nagar, Guntur.,41)Peram Sankar Reddy, son of Peram Krishna Reddy, r/o. 3rd lane, Ragava Nagar Main Road, Guntur. 42) Tellapati Madhavi, W/o. Raghava, r/o. D.No.54-7-1881/1, RTC colony near Koti Reddy Shop, Shop Emplooyees colony, Guntur.43) Tellapati Navyasree, Daughter of Raghava,r/o.D.No.54-07-1881/1, RTC colony near Koti Reddy Shop, Shop Emplooyees colony, Guntur., 44)Puli Aruna, wife of Sambasiva Rao, r/o. D.No.54-06-1847, RTC colony near Koti Reddy Shop, Shop Emplooyeescolony,Guntur district,45) Puli Sambasiva Rao, S/o. Papa Rao, r/o. D.No.54-06-1847, RTC colony near Koti Reddy Shop, Shop Emplooyees colony,Guntur Dt. 46) Pullagorla Venkateswara Rao, S/o. father name not known, Shop Employees Colony, R.T.C Colony, Guntur Dt. 47) Maturi Santosh Kumar, S/o.father name not known, office at Deloitte Parks Vista,Divyasree Town Center,Amani Bellandur Kane Village, Varthur Hobli, Bengaluru, Karnataka-560037,48) Bonennagari Hari Chandra Prasad, S/o.Narapa Reddy, r/o. G-kothapalle, Giddalru Taluka, Racherla mandal, Prakasam Dt..49)Jikkala Bala Rami Reddy, S/o. Chinnapu Reddy, r/o. G-kothapalleGiddalru Taluka, Racherla mandal, Prakasam district.50) Maram Mohan Reddy, son of Pedda Nagi Reddy, r/o. R.T.C cross roads, Gandhi nagar, Hyderabad.51) Reddy Rama lakshamamma, wife of Subba Reddy, r/o. R.T.C cross roads, Gandhi nagar, Hyderabad.52) Kotu Ramana Reddy, S/o. Venkata Reddy, r/o G-kothapalle, Racherla (Md), Prakasam Dt..53) K.Bhagya Lakshmi, W/o. Madhusudhan Reddy, r/o. GoPeram puram camp, Bailuru post, Kolaru mandal, Ballari, Karnataka.54) Medam Kavita, daughter of Pulla Reddy, r/o 8-9, Bommalasatram, Nandyal Dt.55) Kaipu Bhupal Reddy, S/o. Pedda Venkata Reddy, r/o. G-kothapalle, Racherla mandal, Prakasam Dt. 56) Jalireddy Gari Maheswara Reddy, S/o. Chinna Malla Reddy, r/o.G-kothapalle, Racherla (Md), Prakasam Dt.57) Kothakota Gangaiah, S/o. Yellaiah, r/o.G-kothapalle, Racherla (Md), Prakasam Dt..58) Pasam Venkateswara Reddy, S/o.Pasam Venkata Reddy, r/o. A.Koduru, Nandyal district-518523. 59) ReddychidambaramPitchi Reddy, S/o.Nagi Reddy, r/o. G-kothapalle, Racherla (Md), Prakasam district.60) Medam Sadi Reddy, S/o.Bali Reddy, r/o. near Chittiemma shop, RTC colony, Guntur.,61) Bijjam Lakshmi Rajyam, W/o. Venkateswara Reddy, r/o. D.No.54-7-1884, RTC colony near employees park, Guntur.62) Kondreddy Vishnuvardhan Reddy, S/o.Venkata Reddy, r/o. Vengalareddypalle, Giddalru (Md), Prakasm Dt. 63) Jalireddy gari Venkata Reddy, S/o. Pedda Malla Reddy, r/o. G-kothapalle, Racherla (Md), Prakasam Dt.64) Kankara Narayana Reddy, S/o.Chinna Venkata Reddy,r/o.R-kothapalle, Besthavaripeta mandal, Prakasam Dt. 65) Kankara Venkata Reddy, S/o. Bali Reddy, r/o. R-kothapalle, Besthavaripeta (Md), Prakasam Dt. 66) Kankara Chinna Venkata Reddy, S/o.Bali Reddy, r/o.R-kothapalle, Besthavaripeta (Md), Prakasam Dt. 67) Pasam Venkata Reddy, S/o.Poli Reddy, r/o. A-koduru, Nandyal Dt.-518523. 68) Tumu Venkateswara Reddy, S/o.Malla Reddy, r/o.Lakkavaram, Talluru (Md), Prakasam Dt.-523264. 69)Irram Prabhakar Reddy, S/o. Venkata Reddy, r/o.Nandikotkuru, Kurnool Dt.70) Irram Rama Devi wife of Irram Prabhakar Reddy, r/o. Nandikotkuru, Kurnool Dt.71) Mula Rama Sulochana, W/o.Bhaskar Reddy, r/o.G-kothapalle, Racherla (Md), Giddalru mandal, Prakasm Dt. 72) Tulasi Eswar Reddy, S/o.Vijay Sekhar Reddy, r/o. Eluru, Eluru Dt.73) Idamakanti Bhaskar Reddy, S/o. Vannur Reddy, r/o.Giddaluru Village and (Md), Prakasm Dt.74) Dereddy Ranjith Kumar Reddy, S/o. Maheswar Reddy, r/o. Giddaluru (Md), Prakasm Dt.75) Kami Reddy Polamma, W/o. Chinna Poli Reddy, r/o. G-kothapalle, Racherla (Md), Prakasm Dt.76)Madem Eswar Reddy,S/o.Souda Reddy,R/o G-kothapalle, Racherla(Md), Prakasm Dt.77) Kami Reddy Ravi Kumar Reddy, S/o.Narayana Reddy, r/o.G-kothapalle, Racherla (Md), Prakasm Dt.78) Kanku Srinivas Reddy, S/o. Pedda Venkata Reddy, r/o. R-kothapalle, Besthavaripeta mandal, Prakasam Dt.79) Reddy Kasi Reddy,S/o.Chinna Malla Reddy, r/o.R-kothapalle, Besthavaripeta mandal, Prakasam Dt.80) Sirivella Ramadevi, W/o. Rangaswamy Reddy, r/o. G-kothapalle, Racherla (Md), Prakasm Dt.81) Kami Reddy Bala Akki Reddy, S/o. Pedda Poli Reddy, r/o.G-kothapalle, Racherla (Md), Prakasam Dt. 82) Idumakanti Srinivas Reddy, S/o. Pedda Venkata Rami Reddy, r/o.Nallaguttla, Komurolu (Md), Prakasm Dt.83) Kaipu Venkata Rami Reddy, S/o. Bali Reddy, r/o. Gangapalle, Racherla (Md), Prakasm Dt.84) Kondreddy Venkata Reddy, S/o.Guri Reddy, r/o.Vengalareddypalle, Giddalru (Md), Prakasm Dt. 85) Kondreddy Giridhar Reddy, S/o.Venkat Reddy, r/o. Vengalareddypalle,Giddalru mandal, Prakasm Dt. 86) Badham Venkata Lakshmamma, W/o. Nagi Reddy, r/o. Vengala Reddypalle, Giddalru (Md), Prakasm Dt. 87) Kondreddy Vishnu Vardhan Reddy, S/o. Venkata Reddy, r/o. Vengalareddypalle, Giddalru (Md), Prakasm Dt. 88) Chidambaram Swamy Ranga Reddy, S/o.Nagi Reddy, r/o.G-kothapalle, Racherla (Md), Prakasm Dt. 89)Reddy Madhava Reddy, S/o.Malla Reddy, r/o.G-kothapalle, Racherla (Md),Prakasm Dt. 90) Kondreddy Venkata Reddy, S/o. Pedda Venkata Reddy, r/o. Gundrapalle, Komarolu mandal, Prakasam Dt.91) Reddy Chinna Kasi Reddy, S/o.Chinna Malla Reddy, r/o. R-kothapalle, Besthavaripeta (Md), Prakasam Dt. 92) Idamakanti Chaitanya Kumar Reddy, S/o. Prabhakar Reddy, r/o. Vengalareddypalle, Giddalru (Md), Prakasm Dt.93) Bodennagari Malleswara Reddy, S/o.Nagi Reddy, r/o. G-kothapalle, Racherla (Md),Prakasm Dt.94) Pasam Venkata Reddy, S/o. Poli Reddy, r/o. A.Koduru Village, Bandi Atmakuru (Md), Nandayal Dt.95) Jali Reddy Gari Nagamma, W/o. Nagi Reddy, r/o. 2nd lane, R.T.C.Colony, Guntur.96) Kami Reddy Pedda Venkata Subba Reddy, S/o. Venkata Subba Reddy, r/o. G-kothapalle, Racherla (Md), Prakasam Dt.97) Kami Reddy Venkatamma, W/o. Pulla Reddy, r/o. 1st lane R.T.C.Colony, Guntur.98) Kami Reddy Rama Chandra Reddy, S/o.Rami Reddy, r/o. G-kothapalle, Racherla mandal, Prakasam 99) Jali Reddy Gari Maheswar Reddy, S/o. Chinna Malla Reddy, r/o. G-kothapalle, Racherla (Md),Prakasm Dt.100) Loki Reddy Naga lakshmamma, W/o. Narayana Reddy, r/o. Akkireddypalle, Giddalru (Md), Prakasm Dt.101) Mukkera Rama Devi, wife of Ramana Reddy, r/o. 3rd lane, employees colony, Guntur.102) Sangu Cinna Venkata Subba Reddy, S/o. Pedda Subba Reddy, r/o. A.Koduru Village, Bandi Atmakuru Mandal, Nandayal Dt.103) Pasam Raghu Rami Reddy, S/o. Venkata Reddy, r/o.A.Koduru Village, Bandi Atmakuru (Md), Nandayal Dt.104) Kaipu Ramana Reddy, S/o. Chinna Veera Reddy, r/o.Chinaganipalli Village, Racherla mandal, Prakasm Dt.105) The Official Receiver, Guntur District Court, Guntur.

పై నెంబరు ఐ.పి.లోని పిటీషను తనను ఇన్ సాల్వెంట్‌గా డిక్లేర్‌చేయమని దాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైన అభ్యంతరములు ఉంటే తెలుపుకొన వలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది:21-11-2025వ వాయిదావేసి నారు. కావున ఆరోజున ఉ॥గం॥10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీతరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును. (శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు).

వాయిదా తేది:21-11-2025.

ఏ.ఆర్. శ్రీనివాసమూర్తి, పిటీషను తరపు అడ్వకేటు, కృష్ణనగర్ 2వ లైను, గుంటూరు. సెల్: 8019326548

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

వాటర్ ట్యాంక్ పరిసరాల్లో పారిశుధ్య పనులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పారిశుధ్య పనుల అనంతరం వాటర్ ట్యాంక్ పరిసరాలు

చేబ్రోలు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వీరనాయకునిపాలెం గ్రామంలోని వాటర్ ట్యాంక్ చుట్టుపక్కల పారిశుధ్య కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా పంచాయతీ అధికారి టీవీ నాగసాయికుమార్ తెలిపారు. అపరిశుభ్రంగా వీరనాయకునిపాలెం నీటి ట్యాంక్ పరిసరాలు శీర్షికన ఆంధ్రజ్యోతి దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన వార్తకు వారు స్పందించి పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా నాగసాయి కుమార్ మాట్లాడుతూ వాటర్ ట్యాంక్ పరిసరాలలో పిచ్చిమొక్కలను తొలగించి, నీటి ట్యాంక్ పరిసరాలలో ఎక్కడా మురుగునీరు నిల్వలేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డోసింగ్ పంపు సాయంతో ప్రతి 15 రోజులకు ఒకసారి ట్యాంక్ శుభ్రపరుస్తున్నట్లు తెలిపారు. పీడబ్ల్యూఎస్ పథకం ద్వారా పరిసరాలను సుందరంగా ఉంచేందుకు కంచె, గేటు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ తీర్మానం చేసిందని, ఆ పనులను త్వరలో పూర్తిచేయాలంటూ పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

వైద్యుల సలహా మేరకు మందులు వాడుకోవాలి

● మండల వైద్యాధికారి నీహ



అన్నవరంలో మెడికల్ క్యాంపులో సేవలందిస్తున్న డాక్టర్ నీహ

కొల్లిపర, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు వైద్యుల సలహా మేరకు మందులను వాడుకోవాలని మండల వైద్యాధికారి నీహ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అన్నవరంలో వైద్యాధికారులు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపును నిర్వహించారు. వైద్యాధికారులు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేసి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నీహ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం వలన దీర్ఘకాలిక రోగాలను గుర్తించవచ్చునన్నారు. ప్రతి నెల నిర్వహించే ఎఫ్‌పీసీ క్యాంపులో మంచంలో ఉన్న వారికి కూడా ఇంటికి వెళ్ళి వైద్యసదుపాయం కల్పించనున్నట్లు తెలియజేశారు. గ్రామీణ ప్రజలు మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ జానీ బేగం, ఏఎన్ఎం సునీత, డీఈవో బొమ్ము కోటిరెడ్డి, ఆషా కార్యకర్తలు విజయలక్ష్మి, మేరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్వీఐటీలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న ఆర్వీఐటీ విద్యార్థులు

చేబ్రోలు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు ఆర్వీ ఐటీ కళాశాలలో ఎన్ఎస్ ఎస్ యూనిట్, గుంటూరు శ్రీవెల్ఫేర్ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మొత్తం 63మంది విద్యార్థులు ఉత్సాహంగా రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.వి.కృష్ణయ్య, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. మల్లికార్జున పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ రక్తదానం మహాదానం, ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసే ఈ సేవా కార్యక్రమాలలో ప్రతి విద్యార్థి చురుకుగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

25న పాలరైతు జిల్లా మహా సభలు: ములకా

తెనాలి క్రైం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పశుపోషకులకు ప్రోత్సాహకాలు కల్పించాలని అక్టోబరు 25న పాలరైతు జిల్లా మహా సభలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి పిలుపునిచ్చారు. తెనాలి నన్నపనేని సీతారామయ్య సరస్వతమ్మ కల్యాణ మండపంలో అక్టోబరు 25న ఉదయం 10 గంటలకు మహాసభలు నిర్వహిస్తున్నామని పాల రైతులు పాల్గొని తమ సమస్యలు, సూచనలు, సలహాలు అందించాలని ఆయన కోరారు. పాలకు సరైన గిట్టుబాటు ధర లభించకపోవడంతో పశు పోషకులు పశుపోషణను విడనాడుతున్నారని, ఏడాదికేడాది పాల దిగుబడులు తగ్గిపోతున్నాయని దీనిని గుర్తించి పాలకులు చర్యలు తీసుకోవాలని కోరారు.

మట్కా జూదరుల అరెస్టు

పొన్నూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలో మట్కా జూదరులను అరెస్టు చేసినట్లు సీఐ ఎల్.వీరానాయక్ తెలిపారు. పొన్నూరు పట్టణంలోని బాపట్ల బస్టాండ్ వద్ద ఉన్న కార్‌స్టాండ్‌లో మట్కా జరుగుతుందని మంగళవారం పోలీసులకు సమాచారం అందింది. ఈ సమాచారం అందుకున్న అర్బన్ పోలీసులు దాడులు నిర్వహించగా కార్‌స్టాండ్ వద్ద మట్కా ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయగా ఓ వ్యక్తి పారిపోయాడు. పట్టణానికి చెందిన గౌస్ బేగ్, షేక్ ఆషా, నారాయణం శ్రీనివాస్ ఆంజనేయులు, కోపూరి ఏలీషా పట్టుబడగా వారి నుంచి రూ.2,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. షేక్ కరిముల్లా పరారీలో ఉన్నాడు. మట్కా నిర్వహణపై కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.

పురుగు మందు తాగి మహిళ ఆత్మహత్య

తెనాలి క్రైం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాండురంగపేటకు చెందిన ఎస్.కొండమ్మ (58) గర్భకోశ అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. బాధను భరించలేక ఈ నెల 9న ఎలుకల మందు తీసుకుంది. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. దీనిపై కేసు నమోదుచేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చేబ్రోలు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

చేబ్రోలు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి మండల ప్రజాపరిషత్ అధ్యాక్షురాలు కొక్కిలిగడ్డ సాహితి అధ్యక్షత వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజా సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీలు, ఎంఈవోలు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

19న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ జవహర్‌కు సన్మానం

తెనాలి అర్బన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్‌ను ఈ నెల 19న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం సత్కరించనుంది. మంగళవారం సంఘ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ, కొత్తపేటలోని ఎన్జీవో కల్యాణ మండపంలో నిర్వహించే సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సిబార్‌లో ముగిసిన దంత వైద్య వైజ్ఞానిక ప్రదర్శన

పెదకాకాని, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సిబార్ దంత వైద్య కళాశాల రజతోత్సవాల్లో భాగంగా ఈ నెల 9వ తేదీన ప్రారంభించిన దంత వైద్య వైజ్ఞానిక ప్రదర్శన మంగళవారంతో ముగిసింది. ఈ ప్రదర్శనకు విశేష స్పందన లభించిందని కళాశాల డీన్ డాక్టర్ ఎల్.కృష్ణప్రసాద్ తెలిపారు. ఈ ప్రదర్శనను 3000 మందికి పైగా ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు తిలకించి వివిధ దంత వ్యాధులు, వాటి నివారణ, నవీన చికిత్సా పద్ధతులు గూర్చి తెలుసుకున్నారని తెలిపారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి

తెనాలి అర్బన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండల బీజేపీ నాయకులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు కోరారు. దాడిలో గాయపడ్డ చేబ్రోలు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీరామచంద్రమూర్తి, శ్రీనివాసరావులను తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం పరామర్శించారు. వైసీపీలో నుంచి కొంతమంది వ్యక్తులు కూటమి పార్టీలోకి వచ్చి దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. మెరుగైన వైద్యచికిత్స అందించాలని వైద్యులను కోరారు. శ్రీనివాసరావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.

రేపు మంత్రి మనోహర్‌కు బ్రాహ్మణుల వేదాశీర్వచనం

తెనాలి అర్బన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను బ్రాహ్మణ సేవా సమితి వేదాశీర్వచనంతో సత్కరించనుంది. సమితి సభ్యులు ఈ నెల 16న ఎన్ఆర్‌కే కల్యాణ మంపడంలో సభ ఏర్పాటు చేస్తున్నట్లు మంగళవారం తెలిపారు. వేదాశీర్వచన కరపత్రాలను ఆవిష్కరించారు. సమితి గౌరవ అధ్యక్షుడు లక్ష్మణరావు మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధికి, నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి మనోహర్ విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. సభలో బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొంటారని, విద్యార్థులకు ఉపకార వేతనాలు, గోల్డ్‌మెడల్ ప్రదానం మంత్రి చేతుల మీదుగా నిర్వహిస్తామని చెప్పారు. పట్టణంతో పాటు డివిజన్‌లోని బ్రాహ్మణులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో దత్తు, శ్రీనివాస్, మణికిషోర్, రామకృష్ణశర్మ, మాధవశాస్త్రి పాల్గొన్నారు.

పారిశుధ్య పనులకు ప్రజలు సహకరించాలి: ఎంపీడీవో విజయలక్ష్మి

కొల్లిపర, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య పనులకు ప్రజలు సహకరించాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వల్లభాపురంలో పారిశుధ్య పనులను ఆమె తనిఖీ చేశారు. పంచాయతీ సిబ్బందికి పారిశుధ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. తనిఖీలో డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సెలూన్లకు ఉచిత విద్యుత్ విధానం అమలు

తెనాలి అర్బన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్ విధానం అమలులోకి వచ్చిందని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కె.రఘురామయ్య తెలిపారు. నాయీ బ్రాహ్మణుల క్షౌర శాలలకు 200 యూనిట్లు ఉచిత కరెంట్ అందిస్తామని కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసింది. విద్యుత్ అధికారులు క్షౌరశాలలకు వచ్చినప్పుడు వివరాలు అందించాలని, 200 యూనిట్లు వరకు ఉచితమని, ఆపై నుంచి పెరిగిన యూనిట్లకు బిల్లు చెల్లించాలన్నారు. నాయీ బ్రాహ్మణులు నిర్వహించే క్షౌర శాలలకు మాత్రమే ఈ విధానం వర్తిస్తుందన్నారు.

ఆర్ఎంపీ అసోసియేషన్ కార్యదర్శిగా వేణుగోపాల్

తెనాలి అర్బన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తెనాలికి చెందిన నారాయణం వేణుగోపాల్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ సమావేశం మంగళవారం తెనాలిలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు రాజాసిద్ధార్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు, అసోసియేషన్ పదవులకు ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎంపికచేసి ప్రకటించారు. అసోసియేషన్ సభ్యులు, వైఖానస సేవా సంఘం సభ్యులు, బ్రాహ్మణ సమితి సభ్యులు, పరిషత్ సభ్యులు, సమాఖ్య సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రధాన కార్యదర్శి రామారావు, కోశాధికారి పుల్లారావు, రంగారావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు ఇవ్వకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

● సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యుడు పాశం రామారావు

పెదకాకాని, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు ఇవ్వకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యుడు పాశం రామారావు హెచ్చరించారు. మండల కేంద్రమైన పెదకాకానిలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇండ్ల స్థలాలు పట్టాల సాధన కోసం ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి సీపీఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ అధ్యక్షత వహించారు. అనంతరం తహసీల్దార్ పి కృష్ణకాంత్‌కు ఆయా కాలనీల ప్రజలు వినతిపత్రం అందజేశారు.

లెఫ్టినెంట్ మస్తాన్‌కు ఘన సన్మానం

పొన్నూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సేవా కార్యక్రమాల ద్వారా సమాజాభివృద్ధికి పాటుపడుతున్న ఎక్స్ సర్వీస్‌మెన్ సొసైటీ అధ్యక్షుడు లెఫ్టినెంట్ షేక్ మస్తాన్‌కు జనసేన నాయకులు మంగళవారం ఘన సన్మానం నిర్వహించారు. పొన్నూరు ఎక్స్ సర్వీస్‌మెన్ సర్వీస్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుబేదార్ మేజర్ అండ్ హానర్ లెఫ్టినెంట్ షేక్ మస్తాన్‌కు జాతీయ అవార్డు లభించింది. షేక్ మస్తాన్ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్‌సింగ్ నుంచి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పొన్నూరు పట్టణ మండల జనసేన నాయకులు, పొన్నూరులో షేక్ మస్తాన్‌ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

సీపీఆర్‌పై అవగాహన

పొన్నూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం గుండె వ్యాధుల ముప్పు పెరిగిన నేపథ్యంలో సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్‌ఖాన్ అన్నారు. పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మంగళవారం సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మహిళా కార్యకర్తకు టీడీపీ నేతల నివాళి

పొన్నూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. మండల పరిధిలోని వెల్లలూరులో గూడపాటి సుబ్బాయమ్మ సోమవారం సాయంత్రం పొలం పనులకు వెళ్లి గుండెపోటుతో మృతిచెందింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సుబ్బాయమ్మ భర్త మాధవరావును ఫోన్లో పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాల వెంకటేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబురావు, బొర్రు రామారావు తదితరులు సుబ్బాయమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

సామాజిక సేవలో రోటరీ క్లబ్: రాంప్రసాద్

తెనాలి అర్బన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవలో రోటరీ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని రోటరీ జిల్లా గవర్నర్ ఎస్ఈ రాంప్రసాద్ చెప్పారు. సుల్తానాబాద్‌లో మంగళవారం జరిగిన రోటరీ క్లబ్ ఆఫ్ ఆంధ్రా ప్యారిస్ తెనాలి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. క్లబ్ అధ్యక్షుడిగా రావి కృష్ణమోహన్, కార్యదర్శిగా డి.సాగర్‌బాబు, కోశాధికారిగా ఎం.మధుబాబు సభ్యులతో ప్రమాణం చేయించి నియామక పత్రాలు అందించారు.